## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:333 | ఆదివారం జులై 06 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

## సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు
## లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు
## పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం
## లైంగిక దాడులపై సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి





చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 2లో..

## సీఎం రేవంత్ విసిరిన సవాల్ కేటీఆర్‌కు అర్థం కానట్టుంది: మంత్రి సీతక్క



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విసిరిన సవాల్ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు అర్థం కానట్టుందని మంత్రి సీతక్క అన్నారు. అసెంబ్లీలో చర్చకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరింది కేటీఆర్‌కు కాదని.. కేసీఆర్‌కు అని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేత హెూదా ఉన్న కేసీఆర్ చర్చకు రావాలన్నారు. భారత రాష్ట్ర సమితి ఇప్పటికే చచ్చిపోయిందని.. కేటీఆర్ నాయకత్వాన్ని ఆయన చెల్లెలే అంగీకరించడం లేదన్నారు. కేటీఆర్ తమ నాయకుడే కాదని ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పారని సీతక్క పేర్కొన్నారు.

## వాణిజ్య కేంద్రాల్లో రోజుకు 10 గంటల పనికి తెలంగాణ ప్రభుత్వం అనుమతి




హైదరాబాద్: వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళల పరిమితిని తెలంగాణ ప్రభుత్వం సవరించింది. రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వారంలో పని వేళలు 48 గంటలు మించరాదని స్పష్టం చేసింది. పరిమితి దాటితే ఓటీ వేతనం చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రోజులో 6 గంటల్లో కనీసం అరగంట విశ్రాంతి ఇవ్వాలని, విశ్రాంతితో కలిపి 12 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ఆదేశించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పని వేళలు సవరించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## చిన్నారుల కలల సాకారానికి అండగా నిలుస్తాం



అమరావతి: తమకు చదువు చెప్పించాలంటూ నెల్లూరు కమిషనర్‌కు ఇద్దరు చిన్నారులు విజ్ఞప్తి చేయడంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. చదువు కోసం కమిషనర్‌ను చిన్నారులు ప్రాధేయపడటం కలచివేసిందన్నారు. 'ఓ సారూ.. మాకూ చదువు చెబుతారా?' అంటూ ఇద్దరు చిన్నారులపై ఈటీవీ భారత్‌లో వచ్చిన కథనంపై నారా లోకేశ్ స్పందించారు. చిన్నారులు పెంచలయ్య, వెంకటేశ్వర్ల చదువుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య అని, చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అండగా నిలుస్తామని అన్నారు.

## తిరుమలలో జులై 15, 16న వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు: తితిదే



తిరుమల: ఈ నెల 15, 16 తేదీల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలను తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) రద్దు చేసింది. శ్రీవారి ఆలయంలో జులై 15న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, జులై 16న ఆణివార ఆస్థానం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలోనే వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు తితిదే ప్రకటన విడుదల చేసింది. జులై 14, 15 తేదీల్లో ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సులు స్వీకరించబోమని ప్రకటనలో పేర్కొంది.

## మూడేళ్లలో అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తి



అమరావతి: రాజధాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం కోసమే 10వేల ఎకరాలు అవసరమవుతుందని మంత్రి నారాయణ అన్నారు. భూ సేకరణ వల్ల రైతులు నష్టపోతారనే ఉద్దేశంతోనే భూ సమీకరణకు వెళు_న్నట్లు తెలిపారు. అమరావతి రెండో దశ భూ సమీకరణకు ఇప్పటికే 7 గ్రామాల పరిధిలో 20 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు సమ్మతించినట్లు తెలిపారు. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన సీఆర్‌డీఏ 50వ అథారిటీ సమావేశంలో 7 అంశాలకు ఆమోదం తెలిపినట్లు నారాయణ వెల్లడించారు. స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు మరో 2,500 ఎకరాల చొప్పున కేటాయించేందుకు సీఎం అంగీకరించారని వివరించారు. 2లో

# సంపాదకీయం

## ఈసీకి జ్ఞానోదయం కలగాలి!

ఏ ఫిర్యాదు వచ్చినా, ఎలాంటి సమస్య ముంచుకొచ్చినా తక్షణం స్పందించాల్సిన బాధ్యతల్లో ఉన్నవారు మౌనంగా ఉండిపోతే అనుమానాలు బలపడతాయి. అలాంటివారి తటస్థత ప్రశ్నార్థకమవుతుంది. నిరుడు జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల లొసుగులపై అప్పట్లోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదులు చేసింది. కానీ ఎన్నికల సంఘం(ఈసీ) నిమ్మకు నీరెత్తినట్టు ఉండిపోయింది. ఏడాదికాలం గడిచాక ఎట్టకేలకు గురువారం ఢిల్లీలోని ఈసీ ప్రధాన కార్యాలయంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు వివేక్ జోషి, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఆ ఫిర్యాదులపై వైఎస్సార్ కాంగ్రెస్ నాయకుల వివరణల్ని విన్నారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన ఎన్నికల నిర్వహణ లోపరహితంగా ఉండాలి. అనుమానాలకు తావీయకూడదు. కానీ ఏపీలో ఆద్యంతమూ అందుకు విరుద్ధంగా నడిచింది. నోటిఫికేషన్ విడుదల చేసిన మొదట్లోనే కూటమి నాయకులు ఫిర్యాదు ఇవ్వటం తడవుగా జిల్లాల్లో ఉన్నతాధికారుల్ని మార్చారు. అయిదేళ్లుగా అమలవుతున్న పథకాలను సైతం ఆపేయాలని ఆదేశించారు. నిర్ణయం తీసుకునేముందు కనీసం కూటమి నేతల ఆరోపణలకు ఆధారాలున్నాయో లేదో చూసుకోవాలన్న స్పృహ కూడా లేకపోయింది. ఫలితంగా అలాంటి జిల్లాల్లో పోలింగ్ రోజున ఎన్ని అవకతవకలు చోటుచేసుకున్నాయో మీడియా సాక్షిగా బయటపడింది. చాలా గ్రామాల్లో బడుగు వర్గాల్ని ఓటేయకుండా భయభ్రాంతులకు గురిచేశారు. వారి దౌర్జన్యాలకు అనేకమంది తలలు పగిలాయి. ఇళ్లు ధ్వంసమయ్యాయి. కొంపా గోడూ వదిలి చెట్లల్లో పుట్టల్లో తలదాచుకోవాల్సి వచ్చింది. అటు తర్వాత ఇక ఎదురులేదనుకుని ఈవీఎంలను దొంగవోట్లతో నింపేశారు. వీటిపై ఏ క్షణానికాక్షణం ఫిర్యాదులు వెల్లువెత్తినా దిక్కులేకుండా పోయింది. పోలైన నాలుగు కోట్లకుపైగా ఓట్లలో 51 లక్షల ఓట్లు సాయంత్రం 6 తర్వాతే పడ్డాయి. ఇదంతా మాయాజాలం అనిపించదా? ఎన్నికలు ముంగిట్లోకొచ్చాక ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై వదంతులు వ్యాపింపజేసినా ఈసీలో వెంటనే కదలిక లేదు. అటు తర్వాత చంద్రబాబు, లోకేష్‌లపై కేసుపెట్టాలని ఆదేశించారు సరే... దాని అతీగతీ ఏమిటో ఎవరికీ తెలియదు. వేరే రాష్ట్రాల్లో విపక్షాలు ప్రధాని నరేంద్ర మోదీని ఏమైనా అంటే నొచ్చుకుని వెనువెంటనే చర్యలకు ఉపక్రమించిన ఈసీ... అప్పటి ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రాళ్లతో కొట్టాలని బాబు నోరు పారేసుకున్నా చోద్యం చూసింది. ఇవన్నీ ఒక ఎత్తయితే లెక్కింపు నాడు వెల్లడైన వైపరీత్యాలకు అంతూ దరీ లేదు. పోలైన ఓట్లకూ, లెక్కించిన ఓట్లకూ మధ్య భారీ వ్యత్యాసాలున్నాయి. నిరుడు మే నెల 13న రాత్రి 8 గంటలకు ఏపీ పోలింగ్ శాతం 68.12 అని ఈసీ ప్రకటించింది. రాత్రి 11.45కి దీన్ని సవరించి 76.50 శాతమన్నారు. మరో నాలుగు రోజులకల్లా అది 80.66 శాతం అని మాట మార్చారు. మొదట, చివరి ప్రకటనల్లోని అంకెల మధ్య 12.5 శాతం తేడా ఉంది. గతంలోనూ మారిన సందర్భాలు లేకపోలేదు. కానీ ఈ తేడా ఒక శాతంకన్నా ఎప్పుడూ ఎక్కువ లేదు. పర్యవసానంగా సగటున ఒక్కో శాసనసభ స్థానంలో 28,000 ఓట్లు, లోక్‌సభ స్థానం పరిధిలో 1.96 లక్షల ఓట్లు పెరిగాయి. ఇది 87 అసెంబ్లీ స్థానాల్లో గెలుపోటముల్ని నిర్దేశించింది. అంతేనా... పోలింగ్ ముగిసిన రోజున ఈవీఎంలలో ఉన్న చార్జింగ్ శాతం కౌంటింగ్ రోజుకు అమాంతం పెరిగింది. పదో, పదిహేను శాతమో చార్జింగ్ ఉన్నట్టు కనబడింది కాస్తా 98 శాతానికి ఎగబాకింది. రీచార్జబుల్ బ్యాటరీలు కనుక అలాంటిది జరగదని చెప్పటం తప్ప ఈసీ దగ్గర సంతృప్తికరమైన జవాబు లేకపోవటం దిగ్భ్రాంతికరం. బాహాటంగా బయటపడిన ఇలాంటి అవకతవకల పర్యవసానంగానే ఈవీఎంలలోని ఓట్లూ, వీవీ ప్యాట్ స్లిప్‌ల సంఖ్యనూ లెక్కేసి, అవి ఒకదానితో ఒకటి సరిపోయాయో లేదా తేల్చాలని వైఎస్సార్ కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అలాగే పోలింగ్ కేంద్రాల్లో సీసీ టీవీ ఫుటేజ్‌లు ఇవ్వాలని కూడా కోరింది. ఇవేమీ గొంతెమ్మ కోరికలు కాదు. నదురూ బెదురూ లేకుండా కూటమి నేతలు తిమ్మిని బమ్మి చేసిన పర్యవసానంగానే వైఎస్సార్ కాంగ్రెస్ ఈ డిమాండ్లు చేసింది. తమ నిర్వాకం కళ్లముందు కనబడుతున్నప్పుడు మొండిగా అవేమీ ఇచ్చే ప్రసక్తి లేదని చెప్పటం ప్రజాస్వామికమేనా? అసలు సీసీ టీవీ ఫుటేజ్‌లూ, వీవీ ప్యాట్‌లూ ఎందుకొచ్చాయో, ఏ ప్రయోజనాన్ని ఆశించి ఎన్నికల ప్రక్రియలో వాటిని చేర్చాల్సివచ్చిందో సీఈసీకి, మరో ఇద్దరు కమిషనర్లకూ తెలుసా? ఎన్నికల్లో పాల్గొన్న పార్టీలు అనుమానాలు వ్యక్తం చేసినప్పుడు వాటిని నివృత్తి చేయటం వారి బాధ్యత కాదా? కనీసం హేతుబద్ధమైన జవాబైనా ఇచ్చే ప్రయత్నం చేయొద్దా? ఈసీ తీరు దేవతా వస్త్రాల కథను తలపిస్తోంది. కోట్లాది రూపాయలు వ్యయం చేసి సీసీ కెమెరాలూ, వీవీ ప్యాట్‌లు సమకూర్చుకోవటం, వాటిని ఉపయోగంలోకి తీసుకురావటం– తీరా రాజకీయ పార్టీలు సందేహం వెలిబుచ్చినప్పుడు వెల్లడించటం కుదరదని మొండికేయటం, నిబంధనలు ఒప్పుకోవనటం ఏం నీతి? పారదర్శకత లేని ఎన్నికలు జరపటం ఎవర్ని ఉద్ధరించటానికి? ప్రజాస్వామ్యంలో అన్ని వ్యవస్థలకూ శిరోధార్యం రాజ్యాంగం. అది నిర్దేశించిన ప్రకారం నడుచుకోవాలి తప్ప ఇతరేతర ప్రభావాలకు లోను కాకూడదు. మళ్లీ బ్యాలెట్ పత్రాలతోనే ఎన్నికలకు వెళ్లాలన్న డిమాండ్ సర్వత్రా వినిపించటానికి తమ నిర్వాకం కూడా కారణమని ఈసీ తెలుసుకోవాలి. ఈసీ తటస్థతపై తలెత్తుతున్న సందేహాల కారణంగానే ఇప్పుడు బిహార్‌లో ప్రారంభించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట ఓటర్ల జాబితాల నవీకరణకు చేస్తున్న ప్రయత్నాలపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఇప్పటికైనా ఈసీ వైఖరి మారాలి. పారదర్శకంగా వుండే ప్రయత్నం చేయాలి.

## మూడేళ్లలో అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తి

మొదటిపేజీ తరువాయి

అమరావతిలో 5 స్టార్ హెూటళ్లకు అనుబంధంగా 10వేల మంది సామర్థ్యంతో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు అదనంగా 2.5 ఎకరాలు, 7,500 మంది సామర్థ్యంలో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు మరో 2 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించారు. రాజధాని నిర్మాణానికి అవసరమైన ఇసుకను కృష్ణా నదిలో తవ్వుకునేలా సీఆర్‌డీఏకు అనుమతులు మంజూరు చేశారు. ప్రణాళిక ప్రకారం వచ్చే మూడేళ్లలో రాజధాని అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తవుతుందని నారాయణ స్పష్టం చేశారు.

సీఆర్‌డీఏ నిర్ణయాలు

రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్ఎఫ్‌పీగా పిలిచేందుకు ఆమోదం

అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హెూటళ్ల సమీపంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్‌డీఏ ప్రతిపాదనకు అథారిటీ ఆమోదం

మందడం, తుళ్లూరు, లింగాయపాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికన అమోదం

అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనుల కోసం ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుక తవ్వకునేందుకు అనుమతి

వచ్చే రెండేళ్లలో రాజధాని నిర్మాణానికి 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా

భూముల కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం

సీబీఐ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ, ఎంఎస్‌కే ప్రసాద్ క్రికెట్ అకాడమీ, కిమ్స్ సహా 16 సంస్థలకు 65 ఎకరాల భూ కేటాయింపులకు ఆమోదం

రాజధానిలోని ఈ–15 రహదారిపై 6 లైన్ల ఆర్వోబీ నిర్మాణానికి ఆమోదం

పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నాలు ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు ఆమోదం.

## చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

మొదటిపేజీ తరువాయి

వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని పక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ–లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు–గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం

కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

## ఓపెన్ కాస్ట్ గనుల్లో ఉత్పత్తి తగ్గకుండా చర్యలు తీసుకోవాలి: సింగరేణి సీఎండీ బలరాం



హైదరాబాద్: వర్షాకాలంలో ఓపెన్ కాస్ట్ గనుల్లో ఉత్పత్తి తగ్గకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను సింగరేణి సీఎండీ బలరామ్ ఆదేశించారు. జులై నెలకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించడం కోసం రోజుకు 2.15 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 1.80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నారు. సింగరేణి పరిధిలోని ఏరియాల ప్రగతిపై సంబంధిత జీఎంలతో సీఎండీ సమీక్షించారు. వర్షాకాలంలో ఉత్పత్తికి అవరోధంగా ఉన్న అంశాలపై చర్చించి జీఎంలకు అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు తీసుకుంటున్న చర్యలపై సుధీర్ఘంగా అధికారులతో చర్చించారు.

ఇల్లందు జేకే కోల్ మైన్, గోలేటి కోల్ మైన్‌కు సంబంధించిన పర్యావరణ, అటవీ అనుమతులకు ప్రయత్నాలు మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. వినియోగదారులకు ఇస్తామన్న గ్రేడ్ బొగ్గును సరఫరా చేయడానికి ప్రతి ఏరియాలో సీహెచ్‌పీలతో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. కార్మికుల రక్షణకు సంబంధించి గనుల్లో రక్షణ ఆడిట్‌లను నిర్వహించాలన్నారు. ఎక్కడా లోపాలు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సేఫ్టీ విభాగం అధికారులను ఆదేశించారు. సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బొగ్గు రవాణాలో 100 శాతం, ఉత్పత్తిలో 99 శాతం లక్ష్యాలను సాధించడంపై అధికారులు, కార్మికులను సీఎండీ అభినందించారు.

## శేషాచలం అడవుల్లో పోలీసులపై ఎర్రచందనం స్మగ్లర్ల దాడి



సుండుపల్లి: అన్నమయ్య జిల్లా శేషాచలం అడవుల్లో పోలీసులపై ఎర్రచందనం స్మగ్లర్లు, కూలీలు ఎదురుదాడికి దిగారు. సుండుపల్లి మండలం కావలి వద్ద ఉన్న డంపింగ్ కేంద్రం నుంచి ఎర్రచందనం దుంగలను తరలిస్తుండగా.. పోలీసులు పట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో స్మగ్లర్లు ఎదురుదాడి చేసి పరారయ్యారు. వారిలో తమిళనాడుకు చెందిన గోవిందన్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి రూ.80 లక్షల విలువైన 26 దుంగలు.. 2 కత్తులు, 2 గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు. పరారైన మరో 10 మంది ఎర్రచందనం కూలీల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు అదనపు ఎస్పీ వెంకటాద్రి వెల్లడించారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం



హైదరాబాద్,జూలై5:

అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ.1.49 కోట్లు– ఆయా సంఘాలకు.. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి. గ్రామాలు, మండలాల్లో మహిళా

సమాఖ్య సమావేశాలు ఏర్పాటు– చేయాలి. ఈనెల 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలని భట్టి విక్రమార్క తెలిపారు.

## స్టాంప్ సవరణ చట్టం కోసం కసరత్తు

» అసెంబ్లీలో సవరణకు నిర్ణయం

» అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,జూలై5:** రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించకుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని అమలు చేయాలనుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇందుకు అనుగుణంగా తెలంగాణ సవరణ బిల్లు–2025ను తీసుకురావాలని నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు.

# ఫీజు రియంబర్స్మెంట్ ఎత్తివేసే కుట్ర చేస్తున్న రేవంత్ రెడ్డి

- అధిక ఫీజుల వసూళ్లకు ప్రభుత్వం వత్తాసు
- ప్రజాప్రతినిధుల విద్యాసంస్థల్లో ఉచిత విద్య అందించాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి



జనసముద్రం న్యూస్ జులై 6 కరీంనగర్
తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుందని పెండింగ్ బకాయిల విడుదలపై పూటకో మాట మాట్లాడుతూ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని, రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీ అరికట్టకుండా ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని,ప్రజాప్రతినిధులు సేవకులు అయితే వారి విద్యాసంస్థల్లో ఉచిత విద్య ఇవ్వాలని, యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు పేరుతో గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధిని ప్రభుత్వం విస్మరిస్తుందని, విద్యాశాఖ కి ప్రత్యేక మంత్రి కేటాయింపు ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు స్థానిక గణేష్ నగర్ లో ని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మణికంఠ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను తాము అధికారంలోకి వస్తే ఒకేసారి విడుదల చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పి నేడు అధికారంలో వచ్చి 18 నెలలు కావస్తా ఉన్నా ఫీజు బకాయిల విడుదలపై నిర్లక్ష్యం చేస్తున్నారని, అన్ని బకాయిలను విడుదల చేస్తున్నామని చెప్పే ప్రభుత్వం 8000కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయకుండా ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తున్నారని, కొన్ని కార్పొరేట్ కళాశాలలకు అనుగుణంగా ఫీజు బకాయిలు విడుదల చేయకుండా వారు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, రాష్ట్రంలో ప్రవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చిన సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ తన వద్ద పెట్టుకుని ఎందుకు అరికట్టడం లేదని, ప్రజాప్రతినిధులు కూడా విద్య వ్యాపారం చేస్తూ పేరుకే సేవకులం అంటున్నారని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా ఉన్న వారి విద్యాసంస్థలను ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ విద్యాసంస్థలుగా మార్చాలనీ, అందులో ఉచిత విద్య అందించాలని, రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి ఆర్టీసీలో ఉచిత రవాణా అందించాలని, ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని,విద్యార్థినులకు తక్షణమే ఎలక్ట్రిక్ స్కూటీలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త మిలిటెంట్ ఉద్యమాన్ని నిర్వహిస్తామని మణికంఠ రెడ్డి హెచ్చరించారు ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రామారపు వెంకటేష్,మచ్చ రమేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ కేశబోయిన రాము యాదవ్, కనకం సాగర్ తదితరులు పాల్గొన్నారు

# ఎంతోమందికి పునర్జన్మనిస్తూ ప్రాణదాత నిలిచిన కటుకం గణేష్.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి )
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లో నీ రక్తదానం గణేష్ మనిషికి జన్మనిచ్చేది అమ్మ పునర్జన్మ నిచ్చేది రక్తదాత. యువకుల్లో రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించిన కటుకం గణేష్. 4250 పైగా రక్తదాతలను సేకరించిన గణేష్. 17 సంవత్సరాలుగా సేవలందిస్తున్న కటుకం గణేష్. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉమ్మడి జిల్లా ఉత్తమ సామాజిక సేవకుడిగా అవార్డు గ్రహీత. సామాజిక సేవకుడు, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ తో ప్రత్యేక ఇంటర్వ్యూ. యువతలో రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించేందుకు చేసిన ప్రయత్నం ఫలించింది. ఇప్పటివరకు మరికొంత యువతలో ఇంకా అపోహలు తొలగి పోలేవు రక్తదాన ఆవశ్యకతను వివరించి రక్తదాతలను ప్రోత్సహించేందుకు వీలుగా ప్రభుత్వ పక్షాన కూడా కార్యక్రమాలు గణేష్ నిర్వహించారు. గత 17 సంవత్సరాలలో నా విన్నపానికి స్పందించి సకాలంలో రక్తదానం చేసిన దాతలు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు నా ఆలోచన కటుకం గణేష్ నా ఆలోచనకనుగుణంగా ముందడుగు వేసిన యువజనుల, స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలు మరువరానిది ప్రాణాలు నిలిపేది రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి పునర్జన్మ ప్రసాదించేది రక్తం అందుకే రక్తదానాన్ని ప్రాణదానంతో సమానమంటారు ప్రాణాలు పోసే శక్తి మనకు ఉందా. అంతా దైవదీనం అంటూ ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని చూసి నిట్టూరిస్తాము. కానీ ఒక రకంగా ప్రాణం పోసే శక్తి వైద్యులకే కాదు మనకు కూడా ఉందనే విషయాన్ని విస్మరిస్తున్నాము రక్తదానంతో ఎందరికో జీవితాలను ఇవ్వగలరని, మరెందరికో పునర్జన్మను కల్పించే అవకాశం ఒక రక్తదాతకే ఉందనే విషయాన్ని యువతరం గుర్తుంచుకోవాలి. రక్తదానంపై నానాటికి యువతలో సరైన అవగాహన లేకపోవడం రక్తదానంపై భయానికి గురవడం ఇంకా ఉంది. కనుకనే ఇప్పటికీ అత్యవసర సమయాలలో సకాలంలో రక్తం అందక ఎందరో మృత్యువాతకు గురవుతున్నారు. రక్త నిధి కేంద్రాలలో సైతం రక్తం అందుబాటులో రక్తం లేకపోవడంతో అత్యవసర శాస్త్ర చికిత్సల సమయాలలో వైద్యులు సైతం శాస్త్ర చికిత్స చేసేందుకు వెనుకంజ వేస్తున్నారు. మరి అంతటి మహోన్నత రక్తదానంపై యువతలో అవగాహన కల్పిస్తూ గత 17 సంవత్సరాలలో వేలాదిమంది యువతతో రక్తదానం చేయించి రక్తదాన సంధానకర్తగా ముందుకు సాగుతున్నాను కటుకం గణేష్ గురించి. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత, కోరుట్ల సిటీ కేబుల్ రిపోర్టర్ కటుకం గణేష్ 2007 సంవత్సరంలో కోరుట్ల పట్టణంలో ఓ ప్రైవేట్ హాస్పటల్లో ప్రసవ సమయంలో మహిళకు సకాలంలో రక్తం అందక కొట్టుమిట్టాడుతున్న తరుణంలో ప్రత్యక్షంగా అక్కడే ఉన్న కటుకం గణేష్ చలించి వెంటనే ఓ మిత్రునితో రక్తదానం చేయించి తల్లి బిడ్డల సుఖ ప్రసవానికి దోహదపడ్డారు. ఇలాంటి అత్యవసర సందర్భాలలో రక్తదాతలు అందుబాటులో ఉంటే ఎవరి ప్రాణాలైనా కాపాడవచ్చునే ఆయనలో ఆలోచన బీజం పడింది ఇక్కడే తన ఆలోచనకనుగుణంగా ప్రణాళిక







రూపొందించుకున్న గణేష్ పట్టణంలోని యువజన, స్వచ్ఛంద సంస్థల సభ్యులను కలిసి రక్తదానంలో వారి భాగస్వామ్యతను తెలియపరిచారు. గణేష్ ఆలోచనల కనుగుణంగా పట్టణంలోని యువజన సంఘాల సభ్యులు తమ తమ రక్త నమూనా వివరాలను ఆయనకు అందించారు. రక్తనమూనాలు తెలియని వారికి ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సహకారంతో రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. ఇలా ఇప్పటివరకు వందలాది మంది రక్త నమూనాల వివరాలను వారి ఫోన్ నెంబర్లను సేకరించుకున్న గణేష్ నాటి నుండి నేటి వరకు ఎక్కడ రక్త దాతల విషయంలో వెనకంజ వేయలేదు. గణేష్ విన్నపానికి స్పందించిన ఎందరో యువకులు రక్తదానంపై అవగాహన కల్పించుకుని స్వచ్ఛందంగా రక్తదానంపై తమ సుముఖతను తెలియపరుస్తూ తమ వివరాలను గణేష్ కు అందించారు అంతేకాకుండా అత్యవసర శాస్త్ర చికిత్సల సమయంలో, ప్రసవాల సమయంలో కూడా ప్రాణదాతలయ్యారు. ఈ ఉద్యమం కోరుట్ల పట్టణానికి పరిమితం కాకుండా జగిత్యాల, కరీంనగర్, మెట్ పల్లి, ఆర్మూర్, హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు సైతం గణేష్ విన్నపంతో రక్తదానం చేసిన దాతలు కోకొల్లలు... ఇలా 2007 సంవత్సరంలో కటుకం గణేష్ ప్రారంభించిన రక్తదాన ఉద్యమం గడిచిన 17 సంవత్సరాల కాలవ్యవధిలో పలు యువజన, స్వచ్ఛంద దాతల సహకారంతో సుమారు 4250 మందికి పైగా రక్త దానాలు పూర్తయ్యాయంటే ఇదొక్క అసాధారణ కార్యక్రమం అని అనుకోక తప్పదు. ఇంతటి ఆసాధారణ కార్యక్రమాన్ని చేపట్టి రక్తదాన సంధానకర్తగా, ప్రాణదాతగా తన ఆశయాన్ని నెరవేర్చుకున్న కటుకం గణేష్... సామాజిక దృక్పథానికి చిహ్నంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా-2015 సంవత్సరంలో ఆనాటి ఆర్థిక శాఖ మంత్రి, ప్రస్తుతం ఎంపీ ఈటెల రాజేందర్ చేతుల మీదుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉత్తమ సామాజిక సేవకుడిగా -2015 లో అవార్డును అందుకున్నారు. అలాగే ప్రొఫెసర్ జయశంకర్ స్మారక రాష్ట్రస్థాయి పురస్కారం, కాళోజీ పురస్కారం, గ్రామీణ కళాజ్యోతి జీవిత సాఫల్య పురస్కార్ అవార్డు, కోరుట్లకు చెందిన ఈ తరం యూత్ ద్వారా బెస్ట్ బ్లడ్ మోటివేటర్-2010 అవార్డు, జగిత్యాల కళాశ్రీ వారిచే రాష్ట్రస్థాయి అవార్డు, కోరుట్లకు చెందిన శాంతి యూత్ ద్వారా సామాజిక సేవకుడిగా ఉగాది పురస్కారం, రక్తదానంపై విశేష కృషి చేస్తూ యువతలో అవగాహన కల్పించినందుకు ఐ.బి యూత్ వారి ఆధ్వర్యంలో సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు పురస్కారం అందుకున్నారు. అలాగే కేరళ హై స్కూల్ వారి ఆధ్వర్యంలో సినీ నటుడు శివారెడ్డి చేతుల మీదుగా జీవిత సాఫల్య పురస్కార్ అవార్డు అందుకున్నారు. మెట్ పల్లి స్నేహాలయ యూత్ ద్వారా రక్తదాన అవార్డు, జగిత్యాల జిల్లా యువజన సంఘాల సమితి ద్వారా రాష్ట్రస్థాయి అవార్డు, ఆహా ఫౌండేషన్ ద్వారా సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నారు. కోరుట్ల ఒకినోవ మార్షల్ ఆర్ట్ వారి ద్వారా రాష్ట్రస్థాయి అవార్డు, తెలుగు వెలుగు ఫౌండేషన్ ద్వారా జాతీయ మహానంది అవార్డును-2022 వేములవాడలో అందుకున్నారు. అంజలి మీడియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా రత్న2023 అవార్డు, జీర్డ్స్ సేవా పురస్కార్2024 అవార్డు, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్, పెన్షనర్ అసోసియేషన్ వారు విశిష్ట రక్తదాన సంధానకర్త అవార్డు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్మారక పురస్కార్ 2024 అవార్డు, అందుకున్నారు. అంజలి మీడియా గ్రూప్ వార్షికోత్సవం సందర్భంగా హనుమకొండలో జాతీయ రత్న2024 రాష్ట్రస్థాయి అవార్డు, అలాగే డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ లెజెండరీ 2024 రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు. అంతేకాకుండా ఇలా చెప్పుకుంటూ పోతుంటే కోరుట్ల పట్టణంలో రక్తదానంలో చేస్తున్న కృషిని గుర్తించి మరెన్నో అవార్డులు కటుకం గణేష్ కు వివిధ ప్రముఖులచే, స్వచ్ఛంద సంస్థలచే, యువజన సంఘాలచే, ఇలా ఎన్నో ఎన్నెన్నో అవార్డులను, ప్రశంసలను, పురస్కారాలను గణేష్ అందుకున్నారు. ప్రజల మాట.ప్రముఖుల మాట. ప్రతి ఒక్కరి నోట ఇంకా అదే ఉత్సాహంతో ఇప్పటివరకు కూడా సేవా రంగంలో ముందు నిలవడం నిజంగా గర్వకారణం సాధించాలనే తాపత్రయం ఉంటే అద్భుతాలు సృష్టించగలం అనే నానుడికి తగినట్లు గణేష్ కార్యాచరణ వేలాదిమందికి ప్రాణాలు పోసిందంటే గణేష్ యొక్క కృషి,పట్టుదలను సందర్భంగా ఆయనను మనస్ఫూర్తిగా అభినందించాల్సిందే ప్రత్యేకంగా పురస్కారాలు, ప్రశంసాలు, సన్మానాలు కన్నా గొప్పగా ప్రాణాపాయ స్థితిలో అత్యవసర సమయాల్లో సమయానికి రక్తాన్ని ఏర్పాటు చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడి వారి కుటుంబ సభ్యుల గుండెల్లో చిరకాలంగా నిలిచిపోయారు అనడానికి ఎలాంటి సందేహం లేదు ఈ ఇంటర్వ్యూలో సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ మాట్లాడుతూ ఒక మనిషికి అమ్మ జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తాడు కాబట్టి ప్రతి యువత వయసుతో సంబంధం లేకుండా 18 సంవత్సరాలు నిండిన యువకుల నుండి 50 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు రక్తదానం చేయొచ్చు దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మరో ప్రాణాన్ని కాపాడి ప్రాణదాతగా నిలబడి మీ జీవిత ధ్యేయాన్ని సాధించాలని నా విన్నపానికి స్పందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన రక్తదాతలకు మనస్ఫూర్తిగా నా యొక్క పాదాభివందనాలు తెలియజేస్తున్నాను.

# జగిత్యాల డబుల్ బెడ్ రూమ్ అర్బన్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం





జగిత్యాల జూలై జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్ బాబా గౌడ్
జగిత్యాల అర్బన్ కాలనీలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆదేశాలతో అర్బన్ కాలనీలో డబుల్ బెడ్ రూమ్ లో నివసిస్తున్న ప్రజల కొరకు ఉచిత వైద్య శిబిరం డీఎంహెఓ డా.ప్రమోద్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.దీనికి సుమారు 300 పైగా మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.వారు మాట్లాడుతూ జగిత్యాల అర్బన్ కాలనీ కమ్యూనిటీ సేవా కార్యక్రమాలు ముందుంచి నడిపించడం అభినందనీయమని, ఇలాగే కొనసాగాలని కొనియాడారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజాయ్ కుమార్,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఐఏఎస్,హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ప్రమోద్,వైద్యులు,సూపర్వైజర్ శోభ,ఆశ వర్కర్లు,సంఘం అధ్యక్షులు రాజు,సి.చంద్రయ్య,బి.రాజు, నాగభూషణం,జగదీష్ సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శివ మారుతి గీత అయ్యప్ప మందిర రాజగోపుర నిర్మాణానికి దాతల భారీ విరాళం.



( జనసముద్రం న్యూస్ ప్రతినిధి)
5 లక్షల నాలుగు రూపాయల భారీ విరాళాన్ని అందించిన మద్దెల జ్యోతి, కుమారస్వామి దంపతులు దాతలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసిన ఆలయ కమిటీ షాద్ నగర్ పట్టణంలోని లక్ష్మీనరసింహ కాలనీలో గల శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిర రాజగోపురం నిర్మాణానికి దాతలు భారీ విరాళాన్ని అందించారు. పట్టణానికి చెందిన దాత శ్రీ మద్దెల జ్యోతి కుమారస్వామి దంపతులు రాజగోపురం నిర్మాణం నిమిత్తం రూ.5 లక్షల నాలుగు రూపాయల భారీ మొత్తాన్ని విరాళంగా అందించారు. అదేవిధంగా మరో దాత నంద్యాల అనిత, పుల్లారెడ్డి దంపతులు 11,116 రూపాయలు విరాళంగా ఇచ్చారు. సందర్భంగా శివ మారుతి అయ్యప్ప గీత మందిరం ఆలయ కమిటీ తరఫున వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రాజ గోపుర నిర్మాణానికి సహకరించే దాతలు ఆలయ కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయుల (9848132412), ప్రధాన కార్యదర్శి రెటికల్ నందీశ్వర్ (9177032214), కోశాధికారి దాస కృష్ణయ్య (9848446620) లను సంప్రదించవలసినదిగా ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# పురుగుల అన్నం పెడుతున్నారని పాలమూరు యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళన.



( జనసముద్రం న్యూస్ ప్రతినిధి)
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా పాలమూరు విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని యూనివర్సిటీ గేటు ముందు కూర్చొని ఆందోళన యూనివర్సిటీలో చదివే నిరుపేద విద్యార్థులకు సరైన వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆవేదన. వీసి, వార్డెన్ పట్టించుకోవట్లేదని ఆందోళన చేస్తూ మెనూ ప్రకారం పెట్టడం లేదని, నాణ్యత లేదని వండిన అన్నం గేట్ ముందు పెట్టి ధర్నా.

# స్నేహితురాలి పిల్లలకు మిత్రుల చేయూత"



జనసముద్రం న్యూస్ జులై 6 హుజురాబాద్
పంచుకొని పుట్టిన వాళ్లే ఆస్తిపాస్తుల కోసం బాంధవ్యాలను మరిచి ఒకరినొకరు చంపుకుంటున్న ప్రస్తుత రోజుల్లో ఒక స్నేహితురాలి కోసం చేసిన మంచి పని అందరిని ఆలోచింపచేసింది.. వివరాల్లోకి వెళ్తే... హుజురాబాద్ వాస్తవ్యురాలు అయిన బుర్ర కవిత అనారోగ్యంతో ఇటీవల మృతి చెందినది. పిల్లల భవిష్యత్తు విద్యా అవసరాల కోసం తన స్నేహితులు అయినటువంటి విశ్వప్రగతి స్కూల్ మిత్రులు, కాకతీయ జూనియర్ కాలేజీ మిత్రులు మరియు శాతవాహన డిగ్రి కాలేజీ మిత్రులు అందరు కలిసి తన కూతురు అయినటువంటి సుప్రీతికి భవిష్యత్తు విద్యా అవసరాల నిమిత్తం రెండు లక్షల రూపాయలను హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ లో డిపాజిట్ చేసినారు. ఎవరు ఎలా పోతే నాకెందుకుల్తే అనే వాళ్లు ఎక్కువమంది ఉన్న నేటి సమజంలో ఇంకా ఇలాంటి ఫ్రెండ్స్ ఉండటం నిజంగా గొప్ప విషయం. తన స్నేహితురాలి కోసం చేసిన మంచిపనిని మనమంతా అభినందిద్దాం.

# ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి

- టీజేయు జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా



యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.06)
జనసముద్రం న్యూస్ ఆలేరు:-
జిల్లా వ్యాప్తంగా నెలకొన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు.శనివారం రోజున ఆలేరు పట్టణంలో రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు అందించిన ఇండ్ల స్థలాల పట్టాలను ఇచ్చినప్పకి ని ప్లాట్ లను చూపించకపోవడం బాధాకరమని అన్నారు.ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను వెంటనే పరిష్కరించి జర్నలిస్ట్ లకు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు.జర్నలిస్టులకు సొంత ఇండ్లు లేక అద్దె ఇండల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుళ్ళ సిద్దులు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్.నబి తదితరులు పాల్గొన్నారు.

# రా మామ తిందాం హెూటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఏనుగు సుదర్శన్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.06) జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో హెూటల్ శ్రీను వారి కుమారుడు సాయి తేజ నూతనంగా ఏర్పాటు చేసిన రా మామ తిందాం హెూటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఘట్కేసర్ మండల మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సదానంద్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవంలో మాజీ సర్పంచ్ ఇస్తారి,మాజీ వార్డు సభ్యులు దేశం శ్రీకాంత్ గౌడ్,నాయకులు జీవన్ రెడ్డి,జంగయ్య,యాదగిరి ముదిరాజ్,పాండురంగం,నాగరాజ్ ముదిరాజ్,శ్రీనివాస్ ముదిరాజ్,శ్రీకాంత్ చారి,నరేష్,పెంటేష్ ముదిరాజ్,మహేష్,ప్రేమ్చంద్ గౌడ్,భానుచందర్ తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి )
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ యశోద దవాఖాన నుంచి డిశ్చార్జ్ అయ్యారు. నందీనగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. రొటీన్ హెల్త్ చెకప్‌లో భాగంగా గురువారం సాయంత్రం.ఈ నెల 3న. కేసీఆర్ యశోదా హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. బ్లడ్ షుగర్, సోడియం లెవెల్స్ మానిటర్ చేయడం కోసం ఒకటి, రెండు రోజులు హాస్పిటల్‌లో చేరాల్సిందిగా డాక్టర్లు సూచించారు. ఆరోగ్యపరంగా కేసీఆర్‌కు పెద్దగా ఇబ్బందులేమీ లేవని తెలిపారు. నేపథ్యంలో పరీక్షల అనంతరం శనివారం ఉదయం హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యారు.

### నీటి వాటాల సంగతి తేలుస్తా

'కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన నీటి వాటాపై నేను త్వరలోనే స్పందిస్త.. ప్రజల ముందు వాస్తవాలను పెడుత' అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు. స్వల్ప అస్వస్థతతో సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో చేరిన కేసీఆర్ ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు.



శుక్రవారం తనను కలిసేందుకు వచ్చిన పార్టీ ముఖ్యనేతలతో మాట్లాడారు. ఉదయం, సాయంత్రం పార్టీ నేతలతో ముచ్చటించారు. దవాఖానలో ఉన్నా తనను కలవడానికి వచ్చిన నేతలతో రాష్ట్ర ప్రజలు, ఎదుర్కొంటున్న సమస్యలపైనే ఆయన చర్చించడం గమనార్హం. ముఖ్యంగా రైతుల గురించి ఎక్కువ సమయం నేతలతో మాట్లాడారు.

### పంటలెట్ల ఉన్నయి? వానలు పడుతున్నయా

పలకరించేందుకు వచ్చిన నేతలతో కేసీఆర్ మాట్లాడుతూ.రాష్ట్రంలో పంటలెట్ల ఉన్నయి. వానలు పడుతున్నాయా.నీళ్లు అందుతున్నాయా. అంటూ విచారించారు. యూరియా అందడం లేదని చాలాచోట్ల రైతులు చెప్తున్నారని పలువురు నేతలు కేసీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. అనేక ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం దాదాపు చేతులెత్తేసిందని నేతలు తమ తమ ప్రాంతాల్లో ఉన్న పరిస్థితుల గురించి చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఏనాడూ ఇలాంటి ఇబ్బందికర పరిస్థితి రాలేదని రైతులే చెప్తున్నారని, ఈసారి విత్తనాలు, ఎరువుల కొరత తీవ్రంగా ఉన్నదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని కొంత మంది నేతలు చెప్పారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటా గురించి ప్రభుత్వం చేస్తున్న వితండ, అర్థం, పర్థంలేని వాదన గురించి చర్చకు రాగా దీనిపై త్వరలోనే తాను స్పందిస్తానని, ప్రజల ముందు వాస్తవాలను పెడ్తానని కేసీఆర్ చెప్పారు. తెలంగాణ ఉద్యమం, కొత్త రాష్ట్రం ఏర్పాటు. తర్వాత ప్రభుత్వం ఎదుర్కొన్న సవాళ్లు వంటివాటిని నాయకుల వద్ద కేసీఆర్ గుర్తు చేశారు.

# కోరుట్ల పట్టణంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాల భాగంగా అమ్మవారికి హెూమం.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి)
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు నిరహిస్తున్నారు. ఇందులో భాగంగా వారాహి మాత కు శుక్రవారం రాత్రి అమ్మవారి సన్నిధిలో లక్ష్మీ గణపతి, చండీ, వారాహి రుద్ర హెూమం నిర్వహించారు. వారాహి నవరాత్రులు ఆషాఢ మాసంలో 9 రోజుల పాటు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని, కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. ఈ నవరాత్రులు జూన్ 26 నుండి జూలై 4 వరకు నవరాత్రులు నిర్వహిస్తామని జూలై 5 నాడు వారాహి మాత నిమజ్జనం జరుగుతుంది. వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్ట శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు. వారాహి దేవి అనుగ్రహంతో భక్తుల కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. ఆషాఢ మాసంలో వచ్చే నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపుకుంటారని





తెలిపారు. గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వారాహి దేవి నవరాత్రులు జరుపుతున్నామని, కానీ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుతున్నాయని తెలిపారు. వారాహి మాత నవరాత్రులు జరుపుకోవడం కోరుట్ల పట్టణంలో ఇదే మొదటి మొదటిసారి అని ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారని పేర్కొన్నారు. దసరా నవరాత్రులకు, వారాహి నవరాత్రులకు తేడా ఉంటుందని వారాహి నవరాత్రులను గుప్త నవరాత్రులు అంటారని, మాతకు రాత్రి వేళ పూజిస్తారని, వారాహి మాతకు రాత్రి వేళలో ధూపం, దీపం, నైవేద్యం అభిషేకం హెూమం ఉంటాయని, సూర్యాస్త సమయములో పూజ కార్యక్రమాలు జరుపుకుంటారని వారు తెలిపారు. అలాగే జులై 5న అమ్మవారిని ప్రజల, భక్తుల సమక్షంలో నిమజ్జనం చేయబడునని కార్యక్రమానికి పట్టణ ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోగలరని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ మండలి సభ్యులు సంకు అశోక్, కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

- ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకుల పిలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా)జులై.06)
జనసముద్రం న్యూస్ బీబీనగర్:-
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను బీబీనగర్ మండలంలో జయప్రదం చేయాలని ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,గాడి శ్రీనివాస్,కందాడి దేవేందర్ రెడ్డి లు పిలుపునిచ్చారు.శనివారం రోజున బ్రాహ్మణపల్లి రోడ్డు చౌరస్తాలో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో 11 సంవత్సరాలకు పైగా పరిపాలన చేస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికులు ,రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువజనులు, విద్యార్థులు, వృత్తిదారుల సమస్యలను పరిష్కరించకపోగా వీరిపై నిత్యావసర వస్తువుల ధరలు పెంచి మరిన్ని భారాలను మోపిందని అన్నారు. దేశంలో కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడుదారులకు, ధనవంతులకు రాయితీలు ఇస్తూ వారికే మరిన్ని లాభాలు చేకూర్చే విధంగా విధానాలను రూపొందిస్తున్నదని అన్నారు.ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా



మార్చేసి కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు విధివిధానాలను తయారు చేసిందని అన్నారు.ఇవి గనక మన తెలంగాణ రాష్ట్రంలో అమలు జరిగితే పరిశ్రమల్లో పనిచేసేటువంటి కార్మికులకు ఇప్పటివరకు పొందిన సౌకర్యాలు,హక్కులు కోల్పోతారని అన్నారు.ఆరు కాలం కష్టపడి పండించిన పంటకు ధరను నిర్ణయించే అధికారం రైతుకు లేకపోవడం వల్ల మధ్య దళారులతో రైతులు మోసపోతున్నారని అన్నారు.స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయకుండా,కనీస మద్దతు ధరపై పార్లమెంట్ లో చట్టం చేయకుండా నామమాత్రంగా మద్దతు ధర పెంచుతున్నట్లుగా నిర్ణయించడం రైతాంగాన్ని వంచించడమే అవుతుందని అన్నారు.ఉపాధి హామీ కార్మికులకు బడ్జెట్లో నిధులు తగ్గించి వారి ఉపాధిపై దెబ్బతీస్తుందని అన్నారు.సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పిస్తూ,రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తుంటే బిజెపి ప్రభుత్వం మాత్రం ఈ పథకాన్ని ఎట్లా ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పినటువంటి బిజెపి ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలను ఊడపీకుతుందని,అనేక పరిశ్రమల్ని మూసేస్తుందని అన్నారు.అంబానీ,ఆదానీ లకు దేశ సంపదను దోచిపెడుతుందని తెలిపారు. పైగా కలిసి ఉన్న శ్రమజీవులను మతం పేరుతో,కులం పేరుతో,ప్రాంతం పేరుతో విద్వేషాలను రెచ్చగొడుతూ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందని అన్నారు. మహిళల పైన,దళితుల పైన, గిరిజనుల పైన,మైనార్టీల పైన దాడులు నిత్య కృత్యమయ్యాయని అన్నారు.అందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గమైన విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రజలందరూ రాజకీయాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.మండలంలోని అన్ని పరిశ్రమలు స్వచ్ఛందంగా మూసేసి నిరసన తెలుపాలన్నారు. గ్రామాల్లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు నిరసన తెలిపి మండల కేంద్రంలో జరుగు ప్రదర్శనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలయ్య, కీమా, నోముల బస్వారెడ్డి, బానోతు రవి, రాములు, బానోత్ శంకర్, పర్వతం పాండు, కుమార్, జంగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో ఎక్సైజ్ పోలీసుల దాడులు గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి )
ఇతర రాష్ట్రాల వ్యక్తుల్ని టార్గెట్ గా చేసుకుంటూ కొనసాగుతున్న గంజాయి అమ్మకాలు. గంజాయి చాక్లెట్లు 3.5 లక్షల రూపాయల విలువ గల గంజాయి స్వాధీనం జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఉజ్వల రెడ్డి పారిశ్రామిక ప్రాంతాలలో గట్టి నిఘా పెట్టాం. గంజాయి అమ్మకాలను ఖచ్చితంగా గుర్తించి నిందితులను పట్టుకుంటాం.ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి శేఖర్. వేరే ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడి పరిశ్రమలలో కార్మికులుగా పనిచేయడానికి వచ్చిన వ్యక్తులను టార్గెట్ గా చేసుకొని గంజాయి గంజాయి చాక్లెట్లను విక్రయం చేస్తున్న ఒక



వ్యక్తిని నమ్మదగిన సమాచారంతో వారం రోజులు పాటు నిఘా ఉంచి వ్యక్తిని అరెస్టు చేసినట్లు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఉజ్వల రెడ్డి తెలిపారు. ఎక్సైజ్ పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఉజ్వల రెడ్డి మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంగా ఎంతో అభివృద్ధి చెంది, ఎంతోమంది ఇతర రాష్ట్రాల వ్యక్తులు ఇక్కడకు వచ్చి కార్మికులుగా నివసిస్తున్న నందిగామ అయ్యప్ప స్వామి టెంపుల్ వద్ద ఒక చిన్న హెూటల్ కిరాణం వ్యాపారం నిర్వహిస్తూ బీహార్ రాష్ట్రానికి చెందిన పింటూ సింగ్ అనే వ్యక్తి ఉత్తర భారత దేశంలోని కొన్ని రాష్ట్రాల నుండి గంజాయిని తీసుకువచ్చి గుట్టు చప్పుడు కాకుండా పలు కంపెనీలలో పనిచేయుచున్నటువంటి వేరే ఇతర రాష్ట్రాల కార్మికులకు వాటిని అమ్ముతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు.. నిఘా ఉంచి వ్యక్తిని 2.250 కిలో గ్రాముల ఎండు గంజాయి, 9.13 కిలోగ్రాముల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టు చేసిన నిందితుని పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నామని, విచారణ అనంతరం కోర్టులో సమర్పించి రిమాండ్ కు పంపిస్తామని ఉజ్వల రెడ్డి తెలిపారు. విషయంపై ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని పారిశ్రామిక వాడలలో పూర్తి నిఘా ఉంచామని ఎవ్వరు ఇలాంటి అక్రమాలకు పాల్పడిన కచ్చితంగా వారందరినీ పట్టుకొని అరెస్టు చేస్తామని, సమ సమాజ నిర్మాణంలో ప్రజల పాత్ర కూడా ఎంతో ముఖ్యమైనదని, గంజాయి అమ్మడం కొనడం నేరమని, అలా అమ్ముతున్న వారి సమాచారాన్ని మాకు ఇస్తే గోప్యంగా ఉంచి వారిపై చర్యలు తీసుకుంటామని, ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడకు పరిశ్రమలలో పనిచేయడానికి వచ్చి ఇలాంటి అక్రమాలకు తెర లేపుతున్నారని వారిపై పూర్తి నిఘా ఉంచి గంజాయి అక్రమాలను నిరోధిస్తామని తెలిపారు. సమాచారం తెలుసుకొని దాడి జరిపి నిందితున్ని పట్టుకున్న వారిలో నందిగామ ఏరియా ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సునీత, షాద్ నగర్ ఏరియా ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, ఎక్సైజ్ పోలీసులైన రవి, సుధీర్ వినోద్, రాజయ్య, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కి నిధులు పెంచాలి రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య

- ఇందిరమ్మ ఇండ్ల పథకం లో ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వ హామీ ప్రకారం ఆరు లక్షలు ఇవ్వాలి పాలమాకుల జంగయ్య.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి)
వ్యవసాయ కార్మికుల సమస్యలు ప్రభుత్వాలకు ఎందుకు పట్టవు సమాధానం చెప్పాలి. పుస్తకాల నర్సింగరావు.



షాద్నగర్ లో పెన్షనర్స్ భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు జిల్లా 9వ మహాసభ జిల్లా అధ్యక్షులు జే అంజయ్య అధ్యక్షతన జరిగింది మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య మాట్లాడుతూ కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాదిహమి రోజుకు నిర్వీర్యపరుస్తుందని మండిపడ్డారు 2005లో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ పథకం పేదలకు వ్యవసాయ కార్మికులకు జీవనోపాధిగా బ్రహ్మాండంగా కొనసాగిందని అన్నారు అలాంటి పేదల సంబంధించిన పథకం సరైన నిధులు కేటాయించక పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులను తీసివేయడం వెనక ఉన్న ఉద్దేశం పథకాన్ని నిర్వీర్యపరిచి ఎత్తేయాలను వియోచన



చేస్తుందని ఆరోపించారు ఉపాధి హామీ పథకం జోలికి వస్తే తీవ్రమైన పరిణామాలు ఉంటే అని ఆయన హెచ్చరించారు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఆరు గ్యారంటీలు ముఖ్యమైనవని వాటిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం చాలా కీలకమైందని అన్నారు అలాంటి పథకాన్ని ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదు లక్షలు ప్రోస్డింగ్ లు దళిత గిరిజనుల లబ్ధిదారుల చేతిలో పెట్టి చేతులు దులుపుకుంటుంది అని మండిపడ్డారు చిత్తశుద్ధి లేని హామీలు ఇస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అమలు పరిశ్రమడంలో పునర్ ఆలోచన చేయాలని ఆయన సూచించారు వెంటనే దళిత గిరిజనులకు ఆరు లక్షలు ఇంటి నిర్మాణం కోసం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల జిల్లా వ్యాప్తంగా దళిత గిరిజన లబ్ధిదారులను సమీకరించి పెద్ద ఎత్తున సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు అని మండిపడ్డారు ఉచిత బియ్యం ఇచ్చి ప్రజల ఓట్లు కొల్లగొట్టి అధికార దాహంతో జల్సాలు చేస్తున్నారు కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్నారు స్వతంత్రం వచ్చినప్పటి నుంచి నేటి వరకు పేదలు పేదలుగానే ఉన్నారని పేదల బతుకులు ఎలాంటి మార్పు జరగడం లేదని పేదలు పోరాటాల శరణమని వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు మహాసభను ఉద్దేశించి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి మాట్లాడారు మహాసభలు మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయని మూడు సంవత్సరాల కాలంలో చనిపోయిన నాయకులకు అందరికీ సంతాప సూచకంగా రెండు నిమిషాలు మహాసభ మౌనం పాటించింది అనంతరం మూడు సంవత్సరాల కు సంబంధించిన కార్యక్రమాల రిపోర్టు ను జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య ప్రవేశపెట్టారు అనంతరం జిల్లా వ్యాప్తంగా వచ్చిన మండల నాయకత్వం చర్చల్లో పాల్గొని చర్చించారు అని బుద్ధుల జంగయ్య తెలియజేశారు కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ఎస్ లక్ష్మయ్య రమేష్ యాదవ్ జిల్లెల్ల వెంకటేష్ స్వరూప యశోద రాజు నాయక్ రాములు జి జంగయ్య బాలకృష్ణయ్య సిబి చంద్రయ్య సుధీర్ దామోదర్ రెడ్డి లింగం తదితరులు పాల్గొన్నారు.

# వెరీ గుడ్ రాజేందర్ రావు..

- భారీ ర్యాలీ, కార్యకర్తల సమీకరణపై వెలిచాలను ప్రత్యేకంగా అభినందించిన
- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

జనసముద్రం న్యూస్ జులై 6 కరీంనగర్
వెరీ గుడ్ రాజేందర్ రావు.. కీప్ ఇట్ అప్ .. శుక్రవారం హైదరాబాదులో జరిగిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున కార్గే హాజరైన బహిరంగ సభకు కరీంనగర్ నుంచి దాదాపు 300 వాహనాలతో భారీ ర్యాలీతో తరలివచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావును పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ సభ పెద్ద ఎత్తున విజయవంతమైన నేపథ్యంలో శనివారం హైదరాబాదులో పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను వెలిచాల రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడికి రాజేందర్ రావు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సభ విజయవంతం కావడంలో పకడ్బందీ గా వ్యవహరించినందుకు పీసీసీ అధ్యక్షుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేందర్ రావును పిసిసి అధ్యక్షుడు ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలోనే కరీంనగర్ నుంచి 300 వాహనాల ద్వారా 1500 మంది కాంగ్రెస్ నాయకులు, ముఖ్య నేతలతో తరలిరావడం రికార్డు అని పిసిసి అధ్యక్షుడు పేర్కొన్నారు. అదేవిధంగా రాజేందర్ రావు కరీంనగర్ నుంచి చేపట్టిన ర్యాలీ తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ ర్యాలీగా నిలిచిందనీ కితాబు ఇచ్చారు.



## స్వాతి నక్షత్రం సందర్భంగా ఖాద్రీ కొండకు గిరి ప్రదక్షిణ చేసిన శ్రీ వారి భక్తులు.





**కదిరి,జన సముద్రం న్యూస్, జూలై 06:-** సత్యసాయి జిల్లాలోని కదిరి పట్టణానికి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుమ్మర వాండ్ల గ్రామంలో కొండల రాయుడుగా కాటమ రాయుడుగా,చెంచు లక్ష్మీ సమేతంగా శ్రీ కొండల లక్ష్మీ నరసింహ స్వామి వారు వెలసిన కదిరి కొండకి శ్రీ వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రతినెల పెద్దయెత్తున మహిళలు, చిన్నారులు, వృద్దులు, యువకులు, పట్టణ ప్రముఖులు ఖాద్రీ గిరి ప్రదక్షిణ నిర్వహించడం జరుగుతోంది. ఈ నెల గిరి ప్రదక్షిణలో శ్రీ వారి భక్తులు శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం నుంచి పాదయాత్రగా బయలుదేరి గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు.ఈ ప్రదక్షణానికి కదిరి రెవిన్యూ డివిజనల్ అధికారి వీ వీ ఎస్ శర్మ పాల్గొన్నారు.శ్రీ వారి గిరి ప్రదక్షిణకు సుదూర ప్రాంతాల నుంచి విచ్చేస్తున్న భక్తులకు సరైన రహదారి సౌకర్యాన్ని కల్పించడంలో కృషి చేస్తామని తెలిపారు.ఆలయ అర్చకులు కదిరి కొండకి హారతి ఇచ్చి అనంతరం ఖాద్రీ గిరి ప్రదక్షిణ ప్రారంభించడం జరిగింది. గిరి ప్రదక్షిణకు విచ్చేసిన భక్తులకు కుమ్మర వాండ్ల పల్లి గ్రామ ప్రజలు,శ్రీ ఖాద్రీ నృసింహ స్వామి సమితి సభ్యులు పానకం,మజ్జిగ,త్రాగునీరు శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ అధికారులు శ్రీ వారి భక్తులకి ప్రసాదం పంపిణీ చేశారు.కదిరి పట్టణానికి చెందిన కోటిరెడ్డి భక్తులకు అల్పాహార సదుపాయం కల్పించారు.శ్రీ వారి గిరి ప్రదక్షిణకు సాధ్యం అయినంత తొందరగా రహదారి మార్గాన్ని ఏర్పాటు చెయ్యడానికి స్థానిక శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కూడా ప్రయత్నాలు చేస్తున్నారని శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి సభ్యులు,కుమ్మర వాండ్ల పల్లి గ్రామ పెద్దలు తెలియజేశారు.శ్రీవారి గిరిప్రదక్షిణలో పాల్గొన్న ఆర్డీవో కి,భక్తులకు,సహాయ సహకారాలు అందించిన కుమ్మర వాండ్ల పల్లి గ్రామ ప్రజలకు,ఆలయ అధికారులకు పేరు పేరునా శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి నా జాతీయస్థాయి రోయింగ్ క్రీడాకారుడు



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 6 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**
నూతనంగా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ గా ఎన్నికైన పేరం రవీంద్రనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి శాలువా కప్పి శ్రీ స్వామి వారి ప్రసాదం అందజేసిన జాతీయస్థాయి రోయింగ్ క్రీడాకారుడు ఉదర్ల విజయ్ మరియు స్వల్లింగ్%ఒ%రోయింగ్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ జోషి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవసారి ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ కు డైరెక్టర్గా ప్రభుత్వం నన్ను నియమించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు అలాగే రాష్ట్రంలో క్రీడలు మరియు క్రీడాకారుల అభివృద్ధికై ప్రభుత్వం మంచి నిర్ణయాలను తీసుకుంటుందని స్పోర్ట్స్ కోట రెండు నుంచి మూడు శాతానికి పెంచడం క్రీడాకారులకి ఒక వరం అని తెలిపారు దేశంలో క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు అలాగే ద్వారకాతిరుమల నుండి జాతీయస్థాయి రోయింగ్ మరియు సేపక్ తక్రా అనే రెండు విభిన్న క్రీడల్లో 13 సార్లు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పలు పతకాలు సాధించి స్పోర్ట్స్ అథారిటీ మరియు స్వల్లింగ్ రోయింగ్ అసోసియేషన్ తరపున 100కు పైగా పిల్లలకు ఉచిత వేసవి శిక్షణ ఇచ్చినా ఉదర్ల విజయ్ ను ఆయన అభినందించారు ఈ సందర్భంగా జోషి మరియు విజయ్ రవీంద్రనాథ్ ప్రభుత్వం ఈ అవకాశాన్ని ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ఆయనే అనేక మంది క్రీడాకారులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన మంచి వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు అని తెలిపారు

## పెండింగ్ ఈకేవైసీల ను త్వరగా పూర్తి చేయండి.



- విఆర్వో లకు సూచనలు ఇస్తున్న యం.ఆర్ ఓ. కిరణ్ కుమార్.

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 6.**
రేషన్ కార్డు దారులు ఈ కే వై సి పెండింగ్ ఉన్న వాటిని క్లియర్ చేయాలని దుర్గి మండల తహసీల్దార్ బందెల కిరణ్ కుమార్ వీఆర్వో లను ఆదేశించారు. శు క్రవారం మండలతహసీల్దార్ కార్యా లయంలో వీఆర్వో ల సమావేశం జరిగింది. ఈ సమా వేశం లో పలు అంశాల గురిం చి వీఆర్వో లకు సూచనలు ఇ చ్చారు. ప్రతి గ్రామం లో ఉన్న రేషన్ కార్డులలో ఎంత మందికి ఈ కే వై సి పెండింగ్ లో ఉన్నా యో కుటుంబాల వారిగా లిస్ట్ రాసుకోవాలి అన్నారు. యాప్ ను డౌన్లోడ్ చేసుకొని లాగిన్ ఓపెన్ చేసి ఈ కే వైసి ని పూర్తి చేయాలన్నారు. ఈ రోజే వీటి ని పూర్తి చేయాలన్నారు. అలా గే కొన్ని గ్రామాల్లో వీఆర్వో లు లేని చోట డీలర్ల ను సంప్రదించి డేటా ను సేకరించాలన్నారు. జూనియర్ అసిస్టెంట్, కంప్యూ టర్ ఆపరేటర్ ఇద్దరు కలిసి ప్రతి గంటకువచ్చిన సమాచా రం ను ఎప్పటికప్పుడు సమా చారం ఆర్ ఐ కు తెలపా లన్నా రు.ఇంకేమైన సమస్యలుఉంటే సీనియర్ అసిస్టెంట్ కు తెలియజేసి సమస్య లేకుండా చూసుకోవాలన్నారు. ఏదైనా పెండింగ్ ఉంటే దానికి బాధ్యులు మీరే నని అన్నారు. అలాంటి వారికి పనిష్మెంట్ ఉంటుందన్నారు. అందుకని ఈ సర్వే ను జా గ్రత్త గా పూర్తి చేసుకోండి అన్నారు. ఈ సమావేశం లో సర్వేయర్ సాల్మన్ రాజు ఆర్ ఐ. యోబు సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస రావు, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రావు,వీఆర్వో లు కిరణ్, కోటేశ్వరరావు, పద్మావతి,వెంకటేశ్వర్లు, గోపాల్ రెడ్డి, మూర్తి, కుమార స్వామి, అనిల్ శాస్త్రి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పంటల భీమా... రైతుకు ధీమా : పోట్ల నరసింహారావు, మండల వ్యవసాయాధికారి





**జనసముద్రంన్యూస్, జూలై 6**
రైతులు సాగుచేసే ప్రతి ఎకరం పైరులను పంటల భీమా చేయించుకొంటే, అనివార్య పరిస్థితులలో కూడా భీమా పరిహారం అందటం ద్వారా రైతులు ధీమాగా ఉండగలరని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండల వ్యవసాయాధికారి పోట్ల నరసింహారావు తెలియజేశారు. 5.7.2025 శనివారం కారంపూడి గ్రామంలో జరిగిన రైతు సదస్సు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి రైతు వారు సాగు చేసే ప్రతి పంటను ప్రతి ఎకరాన్ని పంటల భీమా పథకంలో విధిగా చేర్చాలని తెలిపారు. పంటల భీమా కోసం రైతులు కట్టే ప్రీమియం కూడా చాలా తక్కువని, మొత్తంలో అది 2% శాతం మాత్రమే అని, మిగిలినదంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయని తెలిపారు. వరికి ఎకరానికి రూ.80/- కట్టాలి, భీమా పరిహారం రూ. 40000/- ఎకరానికి . కంది పంటకి ఎకరానికి రూ.40/- కాగా పరిహారం రూ. 20000 ఎకరానికి : మిరప పంటకు ఎకరానికి రూ.360/- కట్టాలి, భీమా పరిహారం రూ. 90,000/-అదేవిధంగా ప్రత్తికి ఎకరానికి కట్టాల్సిన ప్రీమియం రూ. 1900/- కాగా భీమా పరిహారం రూ. 38000/- వరకు ఉందని తెలిపారు. అదే విధంగా రైతులందరూ పచ్చిరొట్ట ఎరువులైన జీలుగలు వేసుకుని, పూత దశలో భూమిలో కలియదున్నుకొని భూసారం పెంచుకోవాలని, తద్వారా అధిక దిగుబడులు పొందాలని తెలిపారు. 50% సబ్సిడీపై జీలుగలును ప్రభుత్వం అదిస్తుందని, ఇప్పటివరకు మండలంలో 209 క్వింటాళ్ల జీలుగలు రైతులకు పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారంపూడి గ్రామ సర్పంచ్ బాలునాయక్ మాజీ మండల అధ్యక్షుడు చప్పిడి రాము, కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షుడు బొమ్మన శేషగిరిరావు, కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, మస్తాన్ జానీ, నాగారపు రాముడు, ఎస్సీ ఆర్ క్రిష్ణ, జక్కా నరసింహ రావు, బడిగొడుగుల పేరయ్య, శెట్టి హనుమంత రావు, బొమ్మిడి శ్రీను, వ్యవసాయశాఖ సిబంది ప్రసన్న కుమార్, రమేష్, వెంకటేశ్వర్లు నాయక్, హరిబాబు నాయక్, పంటలభీమా ఏజెంట్లు కిరణ్ కుమార్, చంద్రశేఖరరెడ్డి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో

- శ్రీ సాయి వాసవి ఇన్ ఫ్రా, సాయి బాలాజీ రెసిడెన్సి సహకారంతో 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం






**జనసముద్రంన్యూస్, జూలై 6**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్నప్రసాద్ కమిటీ పర్యవేక్షణలో ఈ శనివారం దాతలుగా కీర్తిశేషులు గుండా వెంకయ్య ధర్మపత్ని సరస్వతి మరియు కీర్తిశేషులు గుండా వెంకట సుబ్బారావు జ్ఞాపకార్థం అన్న ప్రసాద భోజనాలకు సహకరించిన వారు శ్రీ సాయి వాసవి ఇన్ఫ్రా, సాయి బాలాజీ రెసిడెన్సి వారి సహకారంతో 300 మందికి అన్న ప్రసాద భోజనాలు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో గుండా హనుమంతరావు ధర్మపత్ని లక్ష్మి, కాకుమాను కుసుమాంబ, అన్న ప్రసాద కమిటీ ఫౌండర్: భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, పల్లా పద్మ, కొల్లివర వెంకట లక్ష్మీ కుమారి, గుండా మహేశ్వరి, చిన్ని అనంతలక్ష్మి, చింతల శారద, మద్దు హైమావతి, ఊటుకూరి వెంకాయమ్మ, ఆతుకూరి అంజలి, ఊటుకూరి వాణి, చింతా రేణుక, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఫార్మసి కాలేజీలో ఫీజుల కోసం వేధింపులు

- మమ్మీ డాడీ ఇక నావల్ల కాదు చచ్చిపోతున్నా.
- సూసైడ్ నోట్ రాసి విద్యార్థిని అదృశ్యం.
- తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు.





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూలై 6:-**
డియర్ మమ్మీ డాడీ.. ఇంక నావల్ల కాదు.చచ్చిపోతున్నా.. అంటూ సూసైడ్ నోట్ రాసి ఓ ఫార్మసీ విద్యార్థిని అదృశ్యమైన సంఘటన శనివారం మదనపల్లె మండలంలో వెలుగులోకి వచ్చి తీవ్ర కలకలం రేపుతోంది. అదృశ్యమైన విద్యార్థిని తల్లి దండ్రులు స్థానిక తాలూక పోలీసుల కిచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గం లోని పిటిఎం మండలం, పట్టెంవాండ్లపల్లికి చెందిన సూర్యనారాయణ, సుజాత దంపతుల కుమార్తె శ్వేతశ్రీచంద్ర మదనపల్లి మండలం, సిటిఎంలోని మహతి ఫార్మసి కాలేజీలో మూడవ సంవత్సరం చదువుతోంది. ఫీజు కట్టలేదని కాలేజి యజమాన్యం విద్యార్థినిని నిలబెట్టి అందరి ముందు ఫోటోలు తీసి అవమానపరిచారని.. ఆ విద్యార్థిని తీవ్ర మనస్తాపానికి గురైంది. శు క్రవారం సూసైడ్ నోట్ రాసి అదృశ్యం మైంది. బిడ్డ ఇంటికి రాకపోవడంతో బిడ్డ ఉంటున్న గదిలో శనివారం సూసైడ్ నోట్ గుర్తించిన తల్లిదండ్రులు వెంటనే స్థానిక తాలూకా పోలీసులను ఆశ్రయించి సూసైడ్ నోటు ఆధారంగా ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు వెంటనే అదృశ్యం కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కేశ ఖండన సందర్భంగా ఆశ్రమం లో అన్నదానం



**రైల్వే కోడూరు జన సముద్రం, న్యూస్ :జూలై, 05**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు మండలం రాఘవ రాజపురం సత్రం వడ్డీ. శ్రీలక్ష్మి, వడ్డీ. శివశంకరయ్య దంపతుల ముద్దుల కుమారుడు వడ్డీ శ్రీనివాసులు కేశ ఖండన సందర్భంగా ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి ఆధ్వర్యంలో అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు వృద్ధులకు దివ్యాంగులకు బాలబాలికలకు అద్భుతమైన ప్రత్యేకమైన మహోన్నత అన్నసంతర్పణ జరిపించడం జరిగింది ఎంతోమంది ఆకలి తీర్చుకొనుటకు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపించిన వడ్డీ వారి కుటుంబ సభ్యులు వడ్డీ శ్రీలక్ష్మి, వడ్డీ శివ శంకరయ్య దంపతులు, వారి ముద్దుల కుమారుడు వడ్డీ శ్రీనివాసులు కేశఖండన విజయవంతంగా జరగాలని ఆ కుటుంబ సభ్యులందరికీ ముక్కోటి దేవతల ఆశీస్సులు జీవితకాలమంతయు ఉండాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు పేరుపేరునా ముక్కోటి దేవతల ద్వారా ప్రత్యేక ఆశీర్వాదాలు అందించారు.

## సరికొత్త ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు గోపాలపురం ఎమ్మెల్యే.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 6 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నత ఆశయాలకు అనుగుణంగా రూపుదిద్దుకున్న కార్యక్రమం అట్టడుగులు ఉన్న పేద ప్రజల్ని ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు సీఎం రూపొందించిన అద్భుతమైన పి4 కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు దేవరపల్లి లో కోటి రూపాయలతో సరికొత్త ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు దేవరపల్లి మండలంలో శిథిలావస్థకు చేరుకున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పునర్నిర్మించేందుకు సంకల్పించారు ఇందుకోసం దేవరపల్లిలో ఉన్న పరమేశు బయోటెక్ లిమిటెడ్ వారితో మాట్లాడగా వారు సి.ఎస్.ఆర్ ఫండ్స్ డొనేషన్ కింద పీ హెచ్ సి పక్కనే ఉన్న స్థలంలో కొత్త హాస్పిటల్ నిర్మించేందుకు ముందుకు వచ్చారు ఇందుకోసం ఒక కోటి రూపాయలు విరాళంగా అందించారు పరమేశు బయోటెక్ లిమిటెడ్ ఎండి ఎమ్మెల్యే కలిసి తూర్పుగోదావరి కలెక్టర్ ని కలిసి తమ ప్రణాళికను వివరించారు మద్దిపాటి చేస్తున్న ఈ పి4 కార్యక్రమానికి కలెక్టర్ కూడా ఎమ్మెల్యేని అభినందించారు కేవలం ఏడాది వ్యవధిలోని దేవరపల్లి ప్రజలకు కొత్త హాస్పిటల్ అందుబాటులోకి రానుంది ఈ సందర్భంగా బిఫోర్ లాంటి అద్భుతమైన కార్యక్రమాన్ని రూపొందించిన చంద్రబాబు నాయుడు నిర్మాణానికి ముందుకు వచ్చిన పరమేశు బయోటెక్ లిమిటెడ్ వారికి ఎమ్మెల్యే మద్దిపాటి ధన్యవాదాలు తెలిపారు

# టిడిపిలో కుటుంబ సాధికార సారధుల పేరిట నూతన వ్యవస్థ



ఒంటిమిట్టజనసముద్రం న్యూస్ జూలై 6
టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీలో కుటుంబ సాధికార సారధుల పేరట కొత్త వ్యవస్థకు శ్రీకారం చుట్టిందని రాజంపేట నియోజకవర్గం రెగ్యులర్ అబ్జర్వర్ చిట్టిబాబు అన్నారు. మండల కేంద్రమైన ఒంటిమిట్ట మయూర గార్డెన్స్ నందు శనివారం ఒంటిమిట్ట తెలుగు తమ్ముళ్లతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో అందరికీ సమన్యాయం ఉంటుందని, ఒకరు పెద్ద ఒకరు చిన్న కాదని అన్నారు. సమన్వయంగా వ్యవహరించి సమావేశాన్ని విజయవంతం చేశారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికే ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రతి 25 కుటుంబాలకు ఈ సాధికార సారధులు ఇన్చార్జిలుగా వ్యవహరిస్తారన్నారు. ఇకపై పార్టీలో ఉన్న సెక్షన్ ఇన్చార్జి అందరినీ కుటుంబ సాధికార సారదులుగా పిలుస్తారని తెలిపారు. సాధికార సారదులుగా మహిళలకు సమ ప్రాధాన్యం ఇస్తామని అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించాలన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించేలా ఈ సారధులు పని చేస్తారని అన్నారు. పార్టీలో ఉన్న సెక్షను ఇన్చార్జులు అందరినీ కుటుంబ సాధికార సారదులుగా పిలుస్తామని తెలిపారు. ప్రతి కుటుంబానికి న్యాయం చేసేందుకే ఈ విభాగం పని చేస్తుందని పేర్కొన్నారు. 25 వేల ఓట్లకు ఓ క్లస్టర్ గా తీసుకుంటామని, 5వేల ఓట్లకు ఒక యూనిట్ గా నిర్ణయిస్తామని తెలిపారు. 50 నుంచి 100 ఓట్ల కోసం ఓ కుటుంబ సాధికార సారధిగా నియమించే ప్రయత్నాలు చేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఒంటిమిట్ట మండలంలోని టిడిపి నేతలు అందరూ కలిసికట్టుగా పనిచేసే పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి కేసీసీలో ప్రాధాన్యత లభించడం జరుగుతుందని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు అన్నారు. సమావేశానికి హాజరైన తెలుగు తమ్ముళ్లు అడిగిన ప్రశ్నలకు అబ్జర్వర్ చిట్టిబాబు కూలంకుషంగా ప్రతి విషయాన్ని వివరించారు. సమావేశానికి హాజరైన తెలుగు తమ్ముళ్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి, మండల అబ్జర్వర్ ఈశ్వరప్ప, టిడిపి మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి యూనిటీ ఇన్చార్జ్ కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ, మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య, ఎంపీపీ ప్రతినిధి నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి, బొడ్డే రమణ ఒంటిమిట్ట మండల పరిధిలోని టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు కప్పల దొడ్డి గ్రామంలో సుపరి పాలన లో తొలి అడుగు



(జనసముద్రం న్యూస్ పెడన ) జూలై 5
గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించిన పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మన పెడన నియోజకవర్గ ప్రజలకు రెట్టింపు సంక్షేమం అందించే దిశగా మేము నిరంతరం కృషి చేస్తున్నాం. ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మీకు ఎంతవరకు అందుతున్నాయో తెలుసుకుని ఎక్కడైనా సమస్యలు ఉంటే అవి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు, రాష్ట్రం ఆర్థికంగా ఎదుర్కొంటున్న సవాళ్ల మధ్యలోనే పేదలకు సంక్షేమం, యువతకు అవకాశాలు, మహిళలకు ఆత్మవిశ్వాసం, వృద్ధులకు భరోసా ఇవ్వడంలో సీఎం శ్రీ చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న కృషి మరువలేనిదని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు, కార్యక్రమం అనంతరం కప్పలదొడ్డి గ్రామంలో నిర్వహించిన గూడూరు మండలంలోని 27 గ్రామపంచాయతీల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో పాల్గొని పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బూత్ కమిటీ ఇన్చార్జిలు తమ తమ గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించాలని కరపత్రాలు పంపిణీ చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్ పోతన స్వామి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, కూటమి నాయకులు కట్ట మునేశ్వరరావు, గోపి నాగబాబు, ఎన్ ఏ బేగ్, కొఠారి మురళీధర్, కొలపల్లి రజిని,వాసన వెంకటేశ్వరరావు, సర్పంచ్ మహమ్మద్ రఫీ, బల్ల సుబ్బ నాగన్న, వాకా శ్రీను, సిరివెళ్ల శ్రీను, కునప రెడ్డి పెద్దిరాజులు, బాసంశెట్టి శ్రీను, మత్తి సుబ్రహ్మణ్యం, శయన సోమయ్య,ఎజ్జు శివాజీ,జన్ను ప్రసాద్, తమ్మన శ్రీనివాసరావు, కాట్రగడ్డ సత్యనారాయణ, పోతుల రాము, కొఠారి సాయికిరణ్, సుంకర అంజిబాబు, కొఠారి ఫణి కుమార్, గంజాల గోవర్ధన్, వాకా శ్రీను,బొర్రా శ్రీను, బొర్రా నాగరాజు, కారుపర్తి మల్లి, గొరిపర్తి చంద్రశేఖర్, చింతగుంట కృష్ణ, గోపిశెట్టి శ్రీనివాస్, కాట్రేడ్డి నాగ మురళి, అంబటి అయ్యప్ప, చోడగం బిక్షాలరావు, పిచ్చుక విజయ్, బొల్లా రాజేష్, సుంకర రవీంద్రనాథ్ ఠాగూర్, బత్తిన రామకృష్ణ, బచ్చుల రామాంజనేయులు, బేతల స్వామి, ఎండీ హాఫిజ్, ఎండీ సలీమ్, గోట్రు ప్రభాకర్,కరిచర్ల భాస్కరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, యూనిట్, బూత్ ఇన్చార్జులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 10 న కొత్త చెరువు లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయండి.

- సీఎం పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





కొత్త చెరువు,జన సముద్రం న్యూస్,జూలై 06:-
పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు లో ఈ నెల 10 న ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనకు విజయవంతం చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రాక సందర్భంగా కొత్తచెరువు ప్రభుత్వ బాలురు,బాలికల పాఠశాల,ఇంటర్,డిగ్రీ కళాశాలను శనివారం జిల్లా అధికారులతో కలిసి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరిశీలించారు.కొత్తచెరువు ప్రభుత్వ పాఠశాల డిగ్రీ కళాశాల మైదానంలో ముఖ్యమంత్రి రాక సందర్భంగా వేదిక ఏర్పాట్లు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో నిర్వహించే సమావేశ ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో మాజీమంత్రి చర్చించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ విద్యా సంస్థల భవనాలను, ప్రహరీ గోడలను చక్కని రంగులతో అలంకారంగా తీర్చిదిద్దాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించడానికి విచ్చేసిన జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డిఓ సువర్ణ తో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు.ముఖ్యమంత్రి సభా నిర్వహణ వేదిక ఏర్పాట్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలసి నిర్వహించే సమావేశ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడే ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ బాబు విద్యార్థులతో ముఖాముఖి, మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలసి సహా పంక్తి భోజనం చేసే స్థలాన్ని పరిశీలించి అందుకు తగిన ఏర్పాట్లపై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తగు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు ముస్తాబు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో కలిసి ప్రభుత్వ విద్యాసంస్థల ఆవరణ ప్రాంతాలను పరిశీలించారు. పరిశుభ్రంగా ఉన్న ఆ చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక గ్రామపంచాయతీ అధికారులకు,పారిశుధ్య సిబ్బందికి సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా ఏర్పాట్లు ఘనంగా ఉండాలని అందుకు తగిన సహాయ సహకారాలు అందించాలని స్థానిక కూటమి పార్టీ నాయకులకు,కార్యకర్తలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సూచించారు. కొత్తచెరువులో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ తో మెగా పేరెంట్స్ టీచర్స్ తో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం పుట్టపర్తి మండలం మామిళ్ళకుంట క్రాస్ వద్ద కూటమి పార్టీల కార్యకర్తలతో ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన పయ్యావుల కేశవ్,జిల్లా మంత్రులు సవితా,సత్యకుమార్ యాదవ్,స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,ఎంపీ పార్థసారథి,ఉమ్మడి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు,ఎంపీ,ఇతర ప్రజా ప్రతినిధులు హాజరు అవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టపర్తి పర్యటనకు నియోజకవర్గం నుంచి కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు

## మాచర్ల 18,19, 20, వి వార్డుల్లో జరిగిన "సుపరిపాలన లో తొలి అడుగు" కార్యక్రమం

- పాల్గొన్న మంజుల వెంకటేశ్వర్లు, మాచర్ల బాబు



జనసముద్రంన్యూస్, జూలై 5
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని18,19, 20 వార్డుల్లో శనివారం "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు, బూత్ ఇంచార్జ్ మాచర్ల బాబు పాల్గొని సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

# ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాతకు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆషాడ సారె



ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం మండల ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి వాసవి క్లబ్ కెసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాతకు శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఉపాలయంలోని పార్వతి అమ్మవారికి పట్టణంలో అగస్తేశ్వర స్వామి దేవస్థానంలో పార్వతి అమ్మవారికి గ్రామ దేవత పైడమ్మ అమ్మవారికి శ్యామలంబ అమ్మవారికి వేణుగోపాల స్వామి గుడి ముత్యాలమ్మ గుడిలోని దేవతామూర్తులకు నూతన పట్టు వస్త్రాలు చీర జాకెట్టు చలిమిడి పసుపు కుంకుమ గాజులు పువ్వులు పండ్లు స్వీట్స్ ను శ్రీ వాసవి మహిళా మండలి వాసవి క్లబ్ కెసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన ఆర్యవైశ్య మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆషాడసారె సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణ శ్రీ వాసవి క్షేత్రం ఆలయ అర్చకులు కోట సతీష్ శర్మ చర్వాన్ భవన్ శ్రీ వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెడన పట్టణ పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాతను దర్శించుకున్న వారికి పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వాసవి క్లబ్ కెసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన వారు తీర్థ ప్రసాదములు అందజేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దేవతామూర్తులను ప్రార్థిస్తూ గత ఆరు సంవత్సరముల నుండి ఆషాడసారె సమర్పిస్తున్నామని పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొమ్మూరి విజయ దుర్గ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కెసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన కోశాధికారి తమ్మన అన్నపూర్ణ ఉపాధ్యక్షురాలు కొల్లూరి పద్మ కార్యవర్గ సభ్యురాలు జల్లూరి శిరీష తమ్మన పుష్పవల్లి శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొమ్మూరి శారద ఆలపాటి లక్ష్మి గౌరవ అధ్యక్షురాలు కొమ్మూరి సుధారాణి కోశాధికారి పొన్నూరు అపర్ణ సభ్యురాలు కొల్లిపర సుందరి తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక నైపుణ్యతలు పెంపొందించుకోవాలి... జిల్లా ఎస్పీ

- జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి కిట్స్ ను (లెదర్ బ్యాగులు) అందజేసిన జిల్లా ఎస్పీ వి.రత్న



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,జూలై 06:-
ప్రతి ఒక్కరు సాంకేతిక నైపుణ్యతలు పెంపొందించుకునే విధంగా కృషి చేయాలని జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ వి.రత్న ఐపిఎస్ సూచించారు.క్షేత్రస్థాయిలో నిర్వహించాల్సిన విధులపై శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ పలు సూచనలు చేశారు,జిల్లాలోని ఫ్యాక్షన్ గ్రామాలలో గొడవలు జరగకుండా ఎప్పటికప్పుడు ముందస్తు సమాచారాన్ని తెలుసుకొని జిల్లా ఉన్నతాధికారులకు అందించాలన్నారు.జిల్లాలో మొహరం వేడుకలు జరుగుతున్న వేళ ఎక్కడ ఎలాంటి గొడవలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అందరూ బాగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి కిట్స్ లెదర్ బ్యాగులను ఎస్పీ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి,ఆర్ ఐ వలి,సోషల్ మీడియా ఎస్ఐ ముని ప్రతాప్,స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పామిడిలో రేపు ప్రజా సమస్యల పరిష్కార వేదికను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



జనసముద్రం న్యూస్ జులై 6 ( పామిడి)
పామిడిలో ఈనెల 7న సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పామిడి మండల కేంద్రంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. పామిడి మండల ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అర్జీదారులు తమ అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని సూచించారు.

# నాకు సహకరిస్తే ఓకే... లేకుంటే అవుట్

- గత ఇంటర్ పరీక్షల్లో కాపీలు అందించిన అధ్యాపకునికి పోస్టు పదిలం
- అందించని అధ్యాపకులు కళాశాల నుంచి అవుట్
- ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలంటు పలువురు డిమాండ్

మాచర్ల, జూలై 6 జన సముద్రం న్యూస్ :
గత ఇంటర్ పరీక్షల్లో ప్రిన్సిపల్ కు సహకరించిన అధ్యాపకుల పోస్ట్ లు పదిలంగా ఉన్నాయి. సహకరించని పలువురి అధ్యాపకులు పోస్టులు ఖాళీ అయిన సంఘటన మాచర్ల మండలం నాగార్జునసాగర్ ఏపీఆర్జేసీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గత ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రిన్సిపల్ సరోజిని ఎగ్జామినేషన్ విధులు నిర్వహించే ఇన్విజిలేటర్స్ కు హుకుం జారీ చేసింది. ఈ సంవత్సరం కళాశాలకు 100 శాతం ఉత్తీర్ణత రావాలంటు పలువురు ఇన్విజిలేటర్స్ కు ఆదేశాలు జారీ చేశారు. అందులో కొంతమంది ఇన్విజిలేటర్సు ప్రిన్సిపల్ కు సహకరించగా మరి కొంతమంది వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో వ్యతిరేకించిన కొంతమంది అధ్యాపకులు ఈ సంవత్సరం కళాశాల పునః ప్రారంభంనాటికి వారి పోస్టులు కోల్పోయి రోడ్డున పడ్డారు. ఆమె ఆదేశాలను పాటించిన కొంతమంది అధ్యాపకులు ఈ సంవత్సరం బ్రహ్మాండంగా కళాశాలలో విధులు నిర్వహిస్తున్నట్లు ఇటీవల తొలగించిన పలువురు అధ్యాపకులు ఆరోపించారు. అయితే గత ఇంటర్ పరీక్షల సమయంలో కళాశాలలోని హెచ్1ఎ రూము వద్ద కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకుడు సాక్షాత్తు స్క్వాడ్ వచ్చి తనిఖీలు చేస్తున్న సమయంలో వారికి పట్టుపడ్డాడని వారు పేర్కొన్నారు. ఆరోజు బోటనీ పరీక్ష జరుగుతుండగా ఆధ్యాపకుడు విద్యార్థులకు కాఫీలు అందిస్తూ ప్యాడు రాగానే హడావుడిగా ఆ కాపీలను జేబులో పెట్టుకున్నట్లు తెలిపారు. ఇదంతా గమనించిన స్క్వాడ్ ఆ ఆధ్యాపకుని నిలదీసి తనిఖీలు చేయగా జేబులో కాఫీలు లభ్యమైనట్లు వారు నిర్ధారణ చేశారన్నారు. తక్షణమే ఆ ఆధ్యాపకున్ని మిగతా పరీక్షల వరకు తొలగించినట్లు వారు తెలిపారు. ఈ తతంగం అంత కళాశాలలోని సీసీ ఫుటేజ్ లో నమోదు అయినట్లు వారు పేర్కొన్నారు. అలా ఆ ఆధ్యాపకుడు ప్రిన్సిపల్ ఆదేశాలను పాటిస్తూ కాఫీలు అందించినందుకు సదరు ప్రిన్సిపల్ ఆ ఆధ్యాపకుడికి ఈ సంవత్సరం బేషరతుగా పోస్టు కల్పించినట్లు వారు తెలిపారు. కానీ ప్రిన్సిపల్ ఆదేశాలను పాటించనందుకు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా తాము విధులు నిర్వహించినందుకు తమ పోస్టులను ప్రిన్సిపల్ తీసేసారని వారు ఆరోపించారు. తక్షణమే దీనిపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి కళాశాలలోని సీసీ ఫుటేజ్ ను పరిశీలించి తక్షణమే ప్రిన్సిపల్ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. అలాగే నిస్వార్థంగా విధులు నిర్వహించిన తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## బండి' వారి బర్త్ డే గిఫ్ట్.. అదిరిందిగా!



జనసముద్రం న్యూస్ జులై 6 కరీంనగర్
తెలంగాణ బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్ర మంత్రి బండి సంజయ్.. పుట్టిన రోజు ఈ నెల 11న. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన భారీ గిఫ్టులనే సిద్ధం చేశారు. వాస్తవానికి రాజకీయ నాయకుల పుట్టిన రోజు నాడు వారికి గిఫ్టులు ఇచ్చేందుకు చాలా మంది ప్రయత్నిస్తారు. కానీ, బండిసంజయ్‌కొంచెండిఫరెంట్‌గాఆలోచించారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయనే గిఫ్టులు పంచాలని నిర్ణయించారు.

కరీంనగర్ నియోజకవర్గం నుంచి పార్లమెంటుకు ప్రాతినిధ్యంవహిస్తున్నబండిసంజయ్..నియోజకవర్గం పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ.. ఈ గిఫ్టులను పంచనున్నారట.

దీనికి సంబంధించి పెద్ద ఎత్తున ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. తనపుట్టిన రోజు నాడు ప్రధాని మోడీకి క్రెడిట్ఇస్తూ..బండిసంజయ్‌పదోతరగతివిద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయాలని నిర్ణయించారు.

ఇదేమీ.. పదో ఇరవయ్యో కాదు.. ఏకంగా 10 వేల మంది విద్యార్థులకు.. అది కూడా ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులకు పంపిణీ చేయాలని నిర్ణయించారు.

ఒక్కొక్క సైకిల్‌కు 4000 రూపాయల చొప్పున ఖర్చు చేశారట. అంటే.. మొత్తంగా 4 కోట్ల రూపాయలను దీనికి వెచ్చించారు. ఈ సైకిళ్లను తన పుట్టిన రోజు కంటే రెండు రోజుల ముందుగానే పక్కాగా పంపిణీ చేసేందుకు రెడీ అయ్యారు.

కరీంనగర్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఈ సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. సైకిల్‌పై ప్రధాని నరేంద్ర మోడీ బొమ్మతోపాటు.. వెనుకాల ఒకరు కూర్చునే స్టాండును కూడా ఏర్పాటు చేశారు. ఇక, కరీంనగర్‌లో 3,096, సిరిసిల్లలో 3,841, జగిత్యాలలో1,137,సిద్దిపేటలో783, హనుకొండలో 491 మంది విద్యార్థులకు ఈ సైకిళ్లను పంపిణీ చేయనున్నట్టు బండి చెప్పుకొచ్చారు.

మొత్తంగా బండి బర్త్‌డే గిఫ్టులపై జిల్లాల్లో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. మరి ఈ కార్యక్రమాన్ని ఎంత అట్టహాసంగా చేస్తారో చూడాలి.

## మొహర్రం వేడుకను ప్రశాంతంగా జరుపుకోండి.జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాస రావు ఐపియస్

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు .
- అందరూ సోదరభావంతో మెలగాలి.




జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 6.
మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాస రావు ఐపియస్ జిల్లా ప్రజలకు తెలిపారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించి గొడవలకు దిగితే చట్టపరమైన చర్యలుంటాయన్నారు.

గ్రామపెద్దలు, చిన్న, పెద్ద తేడా లేకుండా ఉత్తేజభరితంగా జరుపుకునే ఈ వేడుకలలో అల్లర్లకు తావుండరాదన్నారు. అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు.

చిన్నశరగత్, పెద్ద శరగత్ మరియు ఖత్తల్ కార్యక్రమాలు ప్రశాంతవాతావరణంలోముగిసేవిధంగాసహకరించాలని జిల్లా ప్రజలను ఎస్పీ కోరారు.

చట్ట విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మొహ్రరం వేడుకలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించామన్నారు.

అదేవిధంగా జిల్లాలో మొహ్రరం వేడుకలను పురస్కరించుకొనిఅన్నిచోట్ల బందోబస్తుఏర్పాటుచేసినట్లు తెలిపారు.

## నూతన ఎంఇఓగా నాగరాజు బాధ్యతలు స్వీకరణ





చిలమత్తూరు జనసముద్రం న్యూస్ జూలై 06
చిలమత్తూరు మండల ఎంఈవో-I ఎఫ్ ఏ సి గా బాధ్యతలు స్వీకరించిన నాగరాజుకు ఘన స్వాగతం పలికిన చిలమత్తూరు మండల జేఏసీ నాయకులు, ఉపాధ్యాయులు, యమర్సి సిబ్బంది.

ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మండలాన్ని ప్రగతి పథంలో నడపాలని,ఉపాధ్యాయులు అందరూ సహకరించాలని తెలియజేశారూ.

## రాయచోటి ఘటనపై సోషల్ మీడియా, ఇతర ప్రసార మాధ్యమాలలో తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు..:జిల్లా ఎస్పీ హెచ్చరిక..

రాయచోటి, జన సముద్రం న్యూస్ జులై 06:
రాయచోటి ఘటన గురించి అవాస్తవాలను ప్రచారం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. అటువంటి వారిపై చర్యలుతీసుకుంటామని, జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు హెచ్చరించారు.

జాతీయ భద్రతకు భంగం కలిగించేలా సోషల్ మీడియా ఇతర ప్రసారమాధ్యమాలలో తప్పుడు సమాచారంవ్యాప్తిచేసినా, అవాస్తవాలను సృష్టించినా, పుకార్లు ప్రసారం చేసినా, షేర్ చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మరియు సామాజిక మధ్యమాలలో గ్రూప్ అడ్మిన్ లు ప్రతి సమాచారాన్ని తనిఖీ చేసుకోవాలని, మరియు ఒక వేళ ఆయా గ్రూపుల్లో తప్పుడు సమాచారం వస్తే గ్రూప్ అడ్మిన్లపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్‌నాయుడుఓప్రకటనలోహెచ్చరించారు .ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. రాయచోటి ఘటన గురించి ఈ నెల 3వ తేదీన పత్రికా ప్రకటన జారీ చేశామని, ఈ విషయం



గురించి కేంద్ర దర్యాప్తు బృందం విచారణ చేస్తున్నారు. కావున ఎటువంటి విషయాలు ఉన్నా అధికారికంగా అన్నమయ్య జిల్లా పోలీస్ వారు తెలియజేస్తారు.

ఇది జాతీయ భద్రతకు సంబంధించిన విషయమని, ప్రజలు భయభ్రాంతులు కలిగించే ఊహాగానాలు, కథనాలు, దృశ్యాలు సృష్టించినా, పుకార్లు వ్యాప్తి చేసినా, ప్రసారం చేసినా షేర్ చేసినా అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాజంలో ముఖ్యంగా మీడియా పాత్ర విలువైనదని పోలీసు శాఖకు సహకరించాలన్నారు. ఏదైనా విషయానికి సంబంధించి పోలీసు అధికారులను సంప్రదించి నిర్ధారించుకోవాలని, తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్న వారిపై, సృష్టిస్తున్న వారిపై, షేర్ చేస్తున్న వారిపై నిఘా ఉంచినట్లు వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, జాతీయ భద్రతకు కు సంబందించిన విషయాలలో తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం చాలా తీవ్రమైన నేరం గా పరిగనించబడుతుంది. మరియు చట్ట పరమైన పర్యావసనాలు కఠినంగా ఉంటాయి. కావున ఏదైనా సమాచారాన్ని షేర్ చేసే ముందు దాని ప్రమాణీకతను తనిఖీ చేసుకోవడం చాలా ముఖ్యమని జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు సూచించారు.

## స్థానిక పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి:పిరంగి ప్రవీణ్





జనసముద్రం న్యూస్ చిలమత్తూరు జులై 06
జూలై 9న దేశ వ్యాప్తి కార్మిక సమ్మె జయప్రదం చేయాలని సమ్మెకు అన్ని పరిశ్రమలో పని చేసే కార్మికులు పాల్గొనలని చిలమత్తూరు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పరిశ్రమలు , అఫీసులు, బ్యాంకులో సమ్మె నోటిసులు ఇవ్వడం జరిగింది..

**డిమాండ్స్ లేబర్ కోడ్సు రద్దు చేయాలి**

విశాఖ స్టీల్ ప్లాంట్తో సహా అన్ని ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపివేయాలి. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, సమగ్ర శిక్ష, నేషనల్ హెల్త్ మిషన్, 108, 104,ఆరోగ్య మిత్ర తదితర చిరుద్యోగులు, కార్మికులకు కనీస వేతనాలు, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలి. స్కీమ్ వర్కర్ ను కార్మికులుగా గుర్తించాలి

రాష్ట్రప్రభుత్వంపెంచినపనిగంటలుఉపసంహరించుకోవాలి రక్షణ సౌకర్యాలు,నిబంధనలు అమలుచేయకుండా రాత్రిపూట మహిళలు పనిచేయ్యాలనే ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి

స్థానిక పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

## రాష్ట్రంలో రైతు గోడు పట్టని చంద్రబాబు

-రాష్ట్రంలో వ్యవసాయానికి లేదు సాయం
- రాష్ట్రంలో మామిడి రైతు పరిస్థితి అదో గతిపాలి
- వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్



రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 6
పక్క రాష్ట్రాల్లో కర్ణాటక లో మామిడి రైతులు గురించి జెడిఎస్ పార్టీ నాయకుడు ,కేంద్రమంత్రి కుమారస్వామి ఒక్క లేఖ రాస్తే కేంద్రం కలగజేసుకుని 2 లక్షల 50 వేలు టన్నులు, కేజీ 16 రూపాయలతో కనుగోలు చేసింది ..మరి మన ఆంధ్రప్రదేశ్ లో ఇంత మంది ఎంపీల బలంతో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు అయినాది మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ రాష్ట మామిడి రైతుల గిట్టుబాటు ధరపై కేంద్రం దృష్టికి ఎందుకు తీసుకు వెళ్ళలేదు.

ఆంధ్రప్రదేశ్ మామిడి రైతులను ఎందుకు ఆదుకోలేదు. ఇది ఆంధ్రప్రదేశ్ ను పరిపాలిస్తున్న నాయకుల వైఫల్యం కాదా అని వైఎస్ఆర్సిపి నాయకులుతో కలిసి వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ.కర్ణాటకలో ఒక్క లేఖ వల్ల మామిడి పంటకు గిట్టుబాటు ధర వచ్చింది. మరి మన రాష్ట్రంలో ఇంతమంది ఎంపీలు ఉన్న మన ఎంపీలపై ఆధారపడి కేంద్ర ప్రభుత్వం నిలబడింది మరి అటువంటి అప్పుడు ఆంధ్ర రాష్ట్రలో రైతులపై ఎందుకు చిన్నచూపు చూస్తున్నారు చంద్రబాబు నాయుడు కర్ణాటక రాష్ట్రంలో ఒక లేఖతో కర్ణాటక రైతులను ఆదుకున్నాడు కేంద్రమంత్రి కుమార్ స్వామి మరి మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు 25 మంది ఎంపీలు ఇంతమంది ఉండి ఏమి ప్రయోజనం దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఎందుకు ఆదుకోవాలని ఆలోచన రావడం లేదు చంద్రబాబు నాయుడు కి ఎంతసేపు వ్యవసాయం దండగనే అంటాడు తప్ప వ్యవసాయం చేస్తేనే 4 వెళ్ళు నోట్లోకి వెళ్తాయి మన కడుపు నిండుతుందని ఈ ఆలోచన ఎందుకు రావడం లేదు చంద్రబాబు నాయుడు కి ఆయన కడుపుకు అన్నం తినడం లేదా మరి ఏమైనా తిని బతుకుతున్నాడా ఆ మంత్రం ఏదో చెబితే రాష్ట్ర ప్రజలు కూడా ఆ మంత్రాన్ని పాటిస్తూ బతుకుతారు వ్యవసాయాన్ని పూర్తిగా పక్కన పెట్టేస్తారు ఇకనైనా బాబు కలగజేసుకొని రాష్ట్ర రైతులని ఆదుకోకపోతే రాష్ట్ర రైతాంగం మొత్తం ఏకమై చంద్రబాబు నాయుడు కి సరైన సమయంలో తగిన గుణపాఠం చెబుతారు బాబు కి కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ముందుగా పాడి రైతుల పాల రేట్లు తగ్గించే వారి కడుపు కొట్టారు ఆ తర్వాత పొగాకు రైతులయితేనేమి. పసుపు రైతులయితేనేమి. మిర్చి రైతుల నైతినేమీ. వరి రైతులను అయితేనేమి. అందరిని అధోగతి పాలు చేసినాడు బాబు గారు ఏరువాక వచ్చి మళ్లీ వెళ్ళిపోతున్న ఇంతవరకు రైతులకు విత్తనాలు గాని ఎరువులు గాని ఇవ్వాలని ఆలోచన లేదు. రైతు భరోసా ఇస్తా అని చెప్పి ఈనెల ఆనెల అని చెప్పి కాలయాపన చేస్తూ రైతులపై చిన్న చూపు చూస్తున్నాడు బాబు గారు దేశంలో రైతే రాజు అన్నారు పెద్దలు కానీ ఈ రోజు రైతు ఆకాశం వంక నీటి కోసం సాయం కోసం ప్రభుత్వాల వైపు చూస్తూ చేసిన అప్పులు తీర్చలేక పండించిన పంటలు గిట్టుబాటు ధర లేక అప్పులతో సతమతమై రైతు తన పొలాల్లోనే పురుగుల మందు తాగి చనిపోతున్నాడు ఇవన్నీ కూడా మన పాలకులకు చంద్రబాబు నాయుడు కి లోకేష్ కి పవన్ కళ్యాణ్ కి కనపడడం లేదా మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఐదేళ్ల పరిపాలనలో వ్యవసాయం పండగల సాగింది ఆ తర్వాత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పాలనలో వ్యవసాయం పండగలవే సాగింది రైతు కాలర్ ఎగరేసి తిరిగారు కానీ ఈరోజు కూట ప్రభుత్వం వచ్చాక రైతు బతకాల చావాలన మధ్య కొట్టుమిట్టలాడుతున్నాడు ఇకనైనా బాబు గారు రాష్ట్ర రైతుల పైన కనికరించి మామిడి రైతులను కర్ణాటక రాష్ట్రం మాదిరి 16 రూపాయలతో ప్రభుత్వమే కొనుగోలు చేసి మామిడి రైతులను ఆదుకోవాలని కోరుకుంటున్నాము. లేని పక్షంలో కూటమి నాయకులను చంద్రబాబు గారిని రోడ్లమీద తిరగనివ్వరు రైతులు మిమ్మల్ని అని హెచ్చరిస్తున్నాను అని వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయభాస్కర్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు జానం రవీంద్ర యాదవ్. సంజీవయ్య. హజరత్ ఖాదర్ వలీ. క్రిష్ నవాజ్ భాష. పలువురు పాల్గొన్నారు..

## ముదివేడు టోల్ ప్లాజా వద్ద రోడ్డు ప్రమాదం ఆరుగురికి తీవ్ర గాయాలు ముగ్గురి పరిస్థితి ఆందోళనకరం

జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 6:
అన్నమయ్య జిల్లాలోని కురబలకోట మండలం, ముదివేడు టోల్ ప్లాజా వద్ద గొర్రెల లారీ బైకును ఢీ కొట్టి ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం ఉదయం జరిగిన ఘటనపై పోలీసుల కథనం.. అంగళ్లు లో గొర్రెల సంతలో గొర్రెలు అమ్ముకొని టెంపులో పెద్దమండ్యం మండలం ముసలికుంటకు వెళుతుండగా టోల్ ప్లాజా సమీపంలో ఎదురుగా వచ్చిన బైకును బొలెరో ఢీకొట్టి బోల్తా పడింది.

ఈప్రమాదంలో ఆరుగురు తీవ్రంగా గాయపడగా వారిలో ముగ్గురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. బాధితులను



కురబలకోట108, టోల్ ప్లాజా సిబ్బంది మనోహర్ తదితరులు మదనపల్లెకు తరలించారు.

## చిలమత్తూరు మండలంలో సంస్థాగతల ఎన్నికలపై సమావేశం

జనసముద్రం న్యూస్ చిలమత్తూరు జులై 06:
తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాలతో పార్టీ సంస్థాగతల ఎన్నికలపై సమావేశమును గౌరవ శాసనసభ్యులు పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు ఈరోజు మండల కన్వీనర్ ఎగవింటి శ్రీనివాస్ అధ్యక్షతన చిలమత్తూరు మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడమైనది.

ఈ సమావేశంలో మండల ప్రధాన కమిటీ అనుబంధ సంఘాలుసభ్యులఎన్నికపైపేర్లనుస్వీకరించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త పావులూరు శ్రీనివాసరావు సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా ఎస్ రవి భూషణ్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి పురస్కరించుకొని 'మేరా యువ భారత్' అధ్వర్యంలో ఘన కార్యక్రమం

కదిరి,జనసముద్రం న్యూస్, జూలై 06:-
డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ 123వ జయంతి సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కేంద్ర యువజన వ్యవహారాల శాఖ అనుబంధ సంస్థ మేరా యువ భారత్ ఆధ్వర్యంలో జూలై 6న ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించబడినాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ రాష్ట్ర కన్వీనర్ చింత శరత్‌కుమార్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ -విద్యార్థులే దేశ భవిష్యత్తు. మీలో జ్ఞానం,జాతిపై బాధ్యత, దేశభక్తి ఉండాలి.

అటువంటి విలువల ప్రతిరూపమే డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ జీవితం ఆయన 'ఒకే దేశం





– ఒకే రాజ్యాంగం – ఒకే జెండా' సిద్ధాంతాన్ని తీసుకొని పోరాడారు.భారత సంస్కృతి, ఐక్యత కోసం తన ప్రాణాలను అర్పించిన మహానీయుడు. ఆయన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ముందుకు సాగాలి" అని ప్రేరణాత్మకంగా మాట్లాడారు.

ఈ కార్యక్రమానికి మేరా యువ భారత్ జిల్లా కన్వీనర్ వెంకటేష్,డివిజన్ కన్వీనర్ వాసు,కళాశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు, యువ కార్యకర్తలు విశేషంగాపాల్గొనికార్యక్రమాన్నివిజయవంతంచేశారు .

## మాజీ మండలాధ్యక్షుడు మడితాటి రాజారెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 6
శనివారం రోజు రాయచోటి పట్టణం ఎస్ న్ కాలనిలో మాసాపేటరెడ్డివారిపల్లెవాస్తవ్యులుమాజీ మండలాధ్యక్షుడు టీడీపీ సీనియర్ నాయకులు మడితాటి రాజారెడ్డి ఆకస్మిక మరణవార్త విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## టీడీపీ సీనియర్ నాయకులు మడితాటి రాజారెడ్డి హఠాన్మరణంపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి సంతాపం.



**రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 6**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు మడితాటి రాజారెడ్డి మృతికి సంతాపం తెలిపిన"మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ". ఆయన మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సుపరిపాలనల తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్





**కదిరి,జనసముద్రం న్యూస్, జూలై 06:-**

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని కదిరి మున్సిపల్ 29వ వార్డు లో నిర్వహించిన సుపరిపాలనలో–తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు.ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు శాసనసభ్యులు దృష్టికి తీసుకువచ్చారు.ఆయాసమస్యలపరిష్కారానికికృషిచేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు,చైర్మెన్,వైస్ చైర్మన్లు,కౌన్సిలర్లు,వార్డు ఇంచార్జీలు,ప్రజాప్రతినిధులు, అధికారులు,బూత్,క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు,కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భువనగిరి పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.06)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**



ఈనెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.శనివారం రోజున సీఐటీయు ఆధ్వర్యంలో 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ భువనగిరి పట్టణంలోని పాత బస్టాండ్ నుండి రైతు బజార్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు వారి ప్రయోజనాలు అనుకూలంగా విధానాలు తీసుకొస్తూ,కార్మిక చట్టాలను తొలగించడానికి చూస్తున్నదని,యాజమాన్యాలకు సంపద పెంచే విధంగా విధానాలు తీసుకొస్తున్నదని,ఏళ్ల తరబడిగాఅనేకరంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు అసంఘటిత రంగ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు చెల్లించడం లేదని,కార్మిక చట్టాలు అమలు చేయడం లేదని,రెగ్యులర్ చేయడం లేదని,ఉద్యోగ ఆహార భద్రత అమలు చేయాలని 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొనాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,నాయకులు,వివిధ యూనియన్నాయకులుసత్తయ్య,బీరయ్య,వెంకటేశం,వెంకటేష్,ఐలయ్య,రవి,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఐ పి బి ఇన్సూరెన్స్ పథకం


**జనసముద్రం న్యూస్ జులై 6,ఎల్కతుర్తి మండలం**

కేంద్ర ప్రభుత్వం 2 పథకాలను లు ప్రవేశ పెట్టింది ఐ పి బి ఇండియన్ పోస్టల్ బ్యాంక్ ద్వారా ఇన్సూరెన్స్ కవరేజ్ ఇస్తుంది18సంవత్సరములవయస్సునుండి65సంవత్సరముల వయసు వరకు ఈ పథకంలో లో చేరవచ్చును కేవలం 555 రూ రూపాయలతో 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వర్తిస్తుందని, అలాగే 755 రూపాయలతో 15 లక్షల ఇన్సూరెన్స్ ఒక సంవత్సర కాలం వర్తిస్తుంది ప్రతి సంవత్సరము విధిగా రెన్యూవల్ చేసుకోవాలి,

ఒకవేళ శాశ్వత అంగ వైకల్యం, పెరాలిసిస్ వచ్చిన, ప్రమాదంలో చేతులు, కాళ్లు, తీసేసిన ఇన్సూరెన్స్ వర్తిస్తుంది అంతేకాకుండా హాస్పిటల్ లో అడ్మిట్ ఐనా రోజువారీ ఖర్చులకు 1000 రూ,, కూడా అందిస్తుంది అంతేకాదు ఒకవేళ మరణించిన దహన సంస్కారముల ఖర్చులు 5000 రూ ఇస్తుంది ఎంతో ఉపయోగ కరంగా ఉన్నటువంటి పథకం కావున ఎవరినయినా జాయిన్ కావచ్చు యువకులకు మంచి పథకం స్కీమ్ కేవలం 755 రూ 15 లక్షల ఇన్సూరెన్స్ అంటే చాలా తక్కువ ఎమౌంట్తోమంచి పథకం ప్రైవేట్ ఉద్యోగస్తులు ప్రభుత్వ ఉద్యోగస్తులుచిరువ్యాపారులుఅందరూఉపయోగించుకోవచ్చు అని పోస్టల్ డిపార్ట్మెంట్ వారు వివరించారు.

INDIA POST PAYMENT BANK
प्रगति आपकी, विश्वास हमारा

## పాశ మైలారం ఘటన 40 కి చేరిన మృతుల సంఖ్య



**జనసముద్రం న్యూస్ జూలై 6 సంగారెడ్డి జిల్లా:**

సంగారెడ్డి జిల్లా పాశ మైలారంలో శికాచి పరిశ్రమ పేలుడు ఘటనలో మరో మూడు మృతదేహాల వివరాలను గుర్తించారు ఇప్పటివరకు 36 మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు కాగా రియాక్టర్ పారిపేలుడులో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 40 కి చేరింది సిగాచి పరిశ్రమలో శిథిలాల తొలగింపు ఆరో రోజు కొనసాగుతుంది

## పెండింగ్లో ఉన్న సి సి రోడ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలి. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 6**



124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్లో సీసీ రోడ్డు నిర్మాణం చాలా కాలం నుండి పెండింగులో ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయానికి వచ్చి వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. కార్పొరేటర్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి హనుమాన్ నగర్ కాలనీ లో పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణం కొరకు ఇప్పటికే నిధులు మంజూరై ఉన్నాయి కాబట్టి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని అన్నారు. పిలవగానే సానుకూలంగా స్పందించి కాలనీని కి విచ్చేసిన కార్పొరేటర్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పోశెట్టిగౌడ్, ఇద్దయ్య, లక్ష్మణ్, సందీప్, శంషాద్, వెంకటేష్, హరి శంకర్, నిరంజన్, రమేష్, శ్రీను, ఎఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రజల నుంచి అనూహ్య స్పందన







**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్, జూలై 06:**

నియోజకవర్గంలోని పుట్టపర్తి మండలంలోని కొట్లపల్లి గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కూటమి ప్రభుత్వం పాలన అనే కార్యక్రమానికి శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూరకు అనుహ్యంగా 90 సంవత్సరాల వృద్ధురాలు చక్రమ్మ ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా డ్యాన్స్ చేస్తూ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేయి పట్టుకొని నేను సైతం అంటూ ఇంటింటి కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా స్థానికులతో కలసి తిరిగారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మా లాంటి వృద్ధులకు పెద్ద కొడుకుగా ప్రతి నెల రూ. 4000 పెన్షన్ఇవ్వడంవల్లనేసమాజంలోగౌరవంగాబతుకుతూ ఎంతో ఆనందంగా జీవితం గడుపుతున్నామని 90 ఏళ్ల వృద్ధురాలు చక్రమ్మ ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.ప్రతిపేదమొహాల్లో చిరునవ్వులు చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సమస్యలపరిష్కారంకోసమేఇంటింటికికూటమిపాలన కార్యక్రమాన్నిచేపట్టిప్రజలసమస్యలనుతెలుసుకునేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు.

ఏగ్రామంలో చూసిన తనకు ప్రజల నుంచి ఆదరాభిమానాలు లభిస్తున్నాయని కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకుంటుంటే ఆ కుటుంబాల్లో ఆనందం తో పాటుచిరునవ్వు కనబడుతోందన్నారు.

ఇలాంటి మంచి ప్రభుత్వం చిరకాలం ఉండాలని ప్రజలు కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు.ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

అనంతరం అదే గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విజిట్ చేశారు.ఆ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే సైన్స్ పాఠాన్ని బోధించారు.రోడ్డు ఎలా దాటాలి.రోడ్డు దాటి వెళ్ళేటప్పుడుసిగ్నల్స్పడినప్పుడుఏవిధంగా ముందుకు వెళ్లాలి అని విద్యార్థులకు అర్థమయ్యేలా ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి విద్యార్థులకు బోధించారు.

కొట్లపల్లి గ్రామ సచివాలయాన్ని విజిట్ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళే కార్యక్రమంలో భాగంగా కొట్లపల్లి గ్రామంలో గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.సచివాలయ సిబ్బంది హాజరు పట్టిని పరిశీలించి హాజరు కాని ఉద్యోగులకు హాజరు పట్టికలో సెలవు దిద్దారు.గ్రామంలో త్రాగు నీటి సమస్య ఉందని స్థానిక గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతోవెంటనేస్పందించిసంబంధితఅధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామ సచివాలయం కార్యదర్శి గణేష్ కి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశించారు.త్రాగునీటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామంలో రచ్చబండ మీద ఆరుగురు మీద ఇంటి వద్దకూర్చున్నవృద్ధులనువికలాంగులనుఇతంతువులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆప్యాయంగా పలకరించి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు మీకు సక్రమంగా అందుతున్నాయా లేవా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఇంకా ఏమైనా సమస్యకు ఉండి తన దృష్టికి తీసుకోస్తే తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు.

## అనుమతులు లేని ఆర్.ఎం.పి,పిఎంపి క్లినిక్ లపై చర్యలు తీసుకోవాలి
## రామడుగు లక్ష్మణ్ సిపిఐ జిల్లా కార్యదర్శి

**జనసముద్రం న్యూస్, జూలై 06,రామకృష్ణాపూర్ :**



రామకృష్ణపూర్సిపిఐపార్టీ కార్యాలయం నిర్వహించిన ప్రెస్మీట్ లో సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ లు మాట్లాడుతూ

పట్టణం లోని ఆర్ ఎంపీ డాక్టర్ లు హద్దు అదుపు లేకుండా స్వంతగా పరీక్షలు నిర్వహిస్తూ ఇష్టారీతిన వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు దీనికి తోడూ జిల్లా వైద్య అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన వారు ఇష్టారీతిన వైద్యం చేస్తూ వారికి నచ్చిన పద్ధతిలో వారు లేకుంటే వారి వద్ద వున్న అటెండర్స్ కూడా వైద్యం చేస్తున్నారు అన్నారు. గొల్లపల్లి శ్రీనాథ చారి అనే రామకృష్ణ పూర్ కాకతీయ కాలనీకి చెందిన వ్యక్తి భగత్ సింగ్ నగర్ కు చెందిన ఆర్ ఎంపీ డాక్టర్ ఇంజెక్షన్ ఇచ్చిన తర్వాత కొద్ది సేపటికి మరణించటం జరిగిందని కుటుంబ సభ్యులు రామకృష్ణ పూర్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది.పోలీసు శాఖ వారు కేసు నమోదు చేసి ఆర్ఎంపి,పిఎంపి డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

దీని మీద తెలంగాణ మెడికల్ అధికారులకు పిర్యాదు చేయడం జరుగుతుంది అని ఆర్ ఎంపీ డాక్టర్ తో పాటు మెడికల్ షాప్ పైన పిర్యాదు చేయడం జరుగుతుంది అని మెడికల్ షాప్ వాళ్ళు కూడా ఫార్మసీ సర్టిఫికేట్ ఉన్న వారు కాకుండా వేరే వారు ఉండి షాప్ లు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.

ఒక పక్క బాధితుడు మరణించి దుఃఖం లో ఉంటే బాధితుల పక్షాన నిలబడవలసిన కొంత మంది నాయకులు ఆర్.ఎం.పి ల పక్షాన నిలబడి అతనికి మద్దతు ఇస్తూ 2లక్షలకు సెటిల్ మెంట్ చేసి కేసు నమోదు కాకుండా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది ఇంత దారుణంగా ఒక పక్క కుటుంబం దుఃఖం లో ఉంటే ప్రాణానికి 2లక్షల విలువ కట్టడం అనేదిచాలా దురదృష్ట కరము. ఇప్పటికైన పోలీసులు, వైద్య అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలబడి న్యాయం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య,సిపిఐ జిల్లా సమితి సభ్యులు నక్క వెంకటస్వామి, కాదండి సాంబయ్య, మిట్ట పెల్లి ఫౌల్,మామిడి గోపి,సీపీఐ నాయకులు పోలవేని చందర్,ఎగుడ మొండి తదితరులు పాల్గోన్నారు.

## సిపిఐ (యం యల్ )న్యూ డెమోక్రసీ నాయకుడు కామ్రేడ్ యాదగిరి యుగంధర్ అమరత్వం మరువనిది

- జులై 6 నుండి 13 వరకు సంతాప సభలు జరపండి
- కామ్రేడ్ ఇడంపాక శ్రీశైలం పార్టీ డివిజన్ నాయకులు

**జనసముద్రం న్యూస్ కొత్తగూడ ( జులై 6 2025)**



కొత్తగూడ లోని కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ డివిజన్ నాయకులు కామ్రేడ్ఇడంపాక శ్రీశైలం అధ్యక్షతన కామ్రేడ్ యాదగిరి యుగంధర్ సంతాప సభ నిర్వహించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

యుగంధర్ మరణం పార్టీకి తీరని లోటు అని ఆయన సంతాప సభలనులిజూలై 6 నుండి 13 వరకుప్రతిగ్రామంలోనిర్వహించాలనిపిలుపునిచ్చారు యుగంధర్ చిన్నతనం నుండే విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితుడై కొత్తగూడ మండల కేంద్రంలో కాకుండా మండల పరిధి గ్రామాలలో రైతుల కార్మికుల సమస్యల పట్ల క్రియాశీలక పాత్ర పోషించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా ఆయన పోరాటం చేశారు ఎన్ని నిర్బంధాలు వచ్చినా వాటిని అధిగమించిప్రజా సమస్యల్లో సమస్యల పరిష్కారంలో ముందు వరుసలో నిలబడిన వ్యక్తి ప్రజా సమస్యల పోరాటంలో భాగంగా అనేకసార్లు జైలు జీవితాన్ని కూడా అనుభవించాడు అయినా మొక్కవోని ధైర్యంతో పార్టీ పై కమిటీ నిర్ణయాలను తూచా తప్పకుండా అమలు చేస్తూ తుది శ్వాస ఉన్నంత వరకు అలుపెరుగని పోరాటం చేసిన దీశాలి

ఈ సందర్భంగా కామ్రేడ్ యుగంధర్ కు గూడూరు డివిజన్ కమిటీ వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తుంది అన్నారు

ఈ కార్యక్రమంలో పసునూరి రాజమల్లు బూర్క బుచ్చిరాములు తాళ్లపల్లి ప్రభాకర్(రాయుడు) జక్కుల సమ్మయ్య నరేష్ నిర్మల తదితరులు పాల్గొన్నారు

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**యాదాద్రి భువనగిరి జిల్లా ,(జులై.06)జనసముద్రం న్యూస్**






తుర్కపల్లి మండల పరిధిలోని పెద్దతండా మోతిలాల్ కుటుంబాన్ని మరియు గొల్లగూడెంకు చెందిన దేశపాండ్య బాలయ్య మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది.అలాగే నాగాయపల్లి తండాకు చెందిన స్వామి నాయక్,బిల్య నాయక్ తండాకు చెందిన భూక్య గోవింద్ లు మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, నరసింహారెడ్డి,మాజీ ఎంపీపీలు బబ్బూరి రవీందర్ గౌడ్,భూక్య సుశీల రవీందర్,పలుగుల నవీన్, బోయినరాజయ్య,సాగర్లపరమేష్యాదవ్,ఎండీ. రమ్ము,బద్దు నాయక్,రాజేష్ నాయక్,బిచ్చు నాయక్, హరినాయక్,లచ్చిరామ్,భాస్కర్,నల్లశ్రీకాంత్తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి జిల్లా స్వర్ణకార సంఘం ఆర్థిక సాయం

**యాదాద్రి భువనగిరి జనసముద్రం న్యూస్ :**



భువనగిరి పట్టణం స్థానిక అర్బన్ కాలనీ చెందిన పోత్కునూరి శ్రీనివాస్ చారి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న స్వర్ణకారుల యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలా చారి ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి స్వర్ణకారుల సంఘం వారికి 20 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. జిల్లా అధ్యక్షుడు బాలా చారి మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉంటామనివారి మృతి తీరనిలోటని అన్నారు.

ఈకార్యక్రమంలో ప్రధానకార్యదర్శి కొండోజుసంతోష్ కుమార్,కోశాధికారి తంగేల్లపల్లి గిరిధరాచారి, గౌరవ సలహాదారులు సాలేట గోవర్దన్ చారి,వెల్దుర్తి రఘునాథ్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆకారం రాజేష్ చారి, సహాయ కార్యదర్శి వళ్ళబోజు సతీష్ చారి పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం,జూలై 06.2025

## భువనగిరి రోటరీ క్లబ్స్ చేజిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిర ము నిర్వహణ

**జనసముద్రం న్యూస్ ,జూలై 6**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కార్యాలయ ఉద్యోగులకు మరియు పరిసర ప్రజలకు ఉచిత మెగా వైద్య శిబిరము యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో రోటరీ క్లబ్ వారు ఏర్పాటు చేసినారు

ఈ కార్యక్రమానికి భువనగిరి రోటరీకిల అధ్యక్షులు పలుకుల నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా గౌరవనీయులు హనుమంతరావు జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు ఆ తర్వాత అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి గారు భాస్కరరావు గారు డిఆర్డి అధికారి నాగిరెడ్డి గారు డిఎం అండ్ హెచ్ ఓ కార్యదర్శి తవిటి వెంకట నారాయణ అసిస్టెంట్ గవర్నర్ జగదీశ్వర్ 31 50 డిస్ట్రిక్ట్ గవర్నర్ నామిని శ్రీ హరిహర ప్రసాద్ స్థాపక సభ్యులు శెట్టి బాలయ్య యాదవ్ ప్రకాష్ రెడ్డి తెంపల్ల బుచ్చిరెడ్డి మాజీ అధ్యక్షులు కలిపి నరసింహారావు మాజీ కార్యదర్శి కూచిపట్లసత్యనారాయణ రెడ్డి వందర్ శ్రీనివాసరావు మరియు గౌరవ రోటే రోటరీ సభ్యులు పాల్గొన్నారు

యశోద హాస్పిటల్ కు చెందిన పదిమంది వైద్యుడు





వైద్యుల బృందం తమ సిబ్బందితో కలిసి అన్ని వైద్య పరీక్షలనునిర్వహించారుదీనిలో కలెక్టర్ కార్యాలయం చెందిన అధికారులు మరియు ఉద్యోగులు కూడా ఉన్నారు

ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరు ఏ వృత్తిలో ఉన్న ఆరోగ్య పరిరక్షణ అనేది ముఖ్యమని ఇవాళ కలెక్టర్ కార్యాలయంలో

ఉద్యోగులకు ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినరోటరీక్లబ్‌నుఅధ్యక్షులు పలువుల నాగేశ్వరరావు కలెక్టర్ అభినందించారు

ఇలాంటి సేవా కార్యక్రమాలు క్లబ్ నుండి 8హనుమంతు మరెన్నో ఆశిస్తున్నామన్నారు రోటరీ క్లబ్ ప్రజాసేవలో సఫలీకృతం అయినందుకు వారు అభినందనలు తెలియజేశారు

రోటరీ 3150 గవర్నర్ నామిని శ్రీ హరిహర ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఒక అగరగాని సేవా సంస్థగా రోటరీ క్లబ్ అందిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రస్తావించారు పల్స్ పోలియో నిర్వహణలో రోటరీ క్లబ్ ప్రపంచంలోనే అగ్రహారం గా ఉందని అన్నారు

## వైయస్సార్ గార్డెన్లో మహిళలతోగోరింటాకు సంబరాలు





**జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:**

ఐ వి ఎఫ్ ఆధ్వర్యంలో వైయస్సార్గార్డెన్లో గోరింటాకు సంబరాలు ప్రోగ్రాం అంగరంగ వైభవంగా జరిగినది. I జేబీఎఫ్ యాదాద్రి భువనగిరి ఫౌండర్ శ్రీ కుక్కటపు చంద్రశేఖర్ గుప్తా అధ్యక్షతన గోరింటాకు సంబరాలు జరిగినవి.

ఈ కార్యక్రమంలో జేవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా మరియు సతీమణి ఉప్పల స్వప్న గారు (దంపతులు) మరియు జిల్లా కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ గుప్తా మరియు శ్రీమతి పబ్బ స్వప్న( దంపతులు) . రాష్ట్ర ధార్మిక పరిషత్ అధ్యక్షుడు శ్రీ వంగపల్లి అంజయ్య స్వామి గుప్తా శ్రీమతి వంగపల్లి విజయలక్ష్మి ( దంపతులు) ముఖ్య అతిథులుగా విచ్చేసినారు, రాష్ట్రమహిళా అధ్యక్షురాలు శ్రీమతి చందా భాగ్యలక్ష్మి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ లెంకలపల్లి మంజుల రాజు ,జిల్లా ట్రెజరర్ శ్రీమతి సేగు నలని కుమారి, జిల్లా చీఫ్ అడ్వైజర్ శ్రీమతి కలకొండ మణిమాల ,రాష్ట్ర విఆర్ఓ శ్రీమతి సిద్ధి స్వాతి ,జిల్లా పొలిటికల్ చైర్మన్ శ్రీమతి సరాబు తులసి, జేబీఎఫ్జిల్లా కోశాధికారి శ్రీ పడకంటి సందీప్ గుప్త, జేబీఎఫ్భువనగిరి పట్టణం అధ్యక్షులు శ్రీ చీకటిమల్ల రాములుగుప్త,జివిఎఫ్ కార్యదర్శి శ్రీ బిజ్జాల శ్రీనివాస్ గుప్తా,జేబీఎఫ్‌కోశాధికారిశ్రీజంగాలహనుమంతరావు గుప్తా, ఒడిబియ్యం(5) గ్రూప్ అధ్యక్షురాలు శ్రీమతి సోమ సరస్వతి మరియు IVF సభ్యులు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు . మహిళలు పెద్ద ఎత్తున వచ్చి పూజా కార్యక్రమాలు చేసి భోజనాలు స్వీకరించి విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు , జై వి ఎఫ్యాదాద్రి భువనగిరి ఫౌండర్ కుక్కటపు చంద్రశేఖర్ గుప్త ఆధ్వర్యంలో విచ్చేసిన అతిధులకు మరియుమహిళాగ్రూపువారికి షీల్డ్స్ & శాలువాలతో సత్కరించినారు.

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు వందరోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ టి మోహన్

**కోరుట్ల నియోజకవర్గం,(జూలై.06)(జనసముద్రంన్యూస్ ):**

మెట్‌పల్లి పట్టణంలోని 11వ వార్డులో తడి చెత్త,పొడి చెత్త,హానికరమైనచెత్త గురించి ,ప్రజలకు అవగాహన చేసినారు కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఇంటి నుంచి ఇచ్చే తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తను వేరు వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అంది ఇవ్వాలని రోడ్లమీద ఎక్కడపడితే అక్కడ చెత్తను పారవేసినచో జరిమానా విధించబడునని తెలిపినారు మెట్పల్లిపట్టణంలోచెత్తరహితపట్టణంగాతీర్చిదిద్దుతా మని తెలిపినారు వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన చేస్తూ వార్డులో ఉన్నటువంటి పూల కుండీలలో కుండలలో ఉన్ననీటినిదోమలు వ్యాప్తి చెందకుండా తీయించడం జరిగిందని తెలిపినారు

వర్షాకాలంలో డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా



జ్వరం రాకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని మీ ఇంటిలోపల కూలర్లలో పూల కుండీలలోడ్రమ్ములలో నీళ్లు నిలువ ఉండకుండా చూడాలని ఎప్పటికప్పుడు నీరును మార్చి వేయాలని తెలిపినారు మీ ఇంటి లోపలఇంటిపరిసరాలలోపరిశుభ్రంగాఉంచుకోవాలని తెలిపినారు



మెట్పల్లి పట్టణమునుక్లీన్ సిటీగా తయారు చేద్దామని తెలిపినారు ప్రజలు రోడ్లమీద మురికి కాలువలుచెత్త వేయవద్దని తెలిపారు

కార్యక్రమంలోసానిటరీఇన్స్పెక్టర్‌రత్నాకర్,వార్డ్ఆఫీసర్ ప్రేమలత,ఎన్విరాన్మెంట్ఇంజనీర్‌విష్ణు,ముజీబ్,ఎండి నిజాం,అశోక్,నరేష్,ప్రజలుపాల్గొన్నారు

## ఆషాడ మాస గోరింటాకు పండగ మహోత్సవం
## ఖని 33వ డివిజన్ లో ఘనంగా గోరింటాకు వేడుకలు

**జనసముద్రం న్యూస్ : జూన్ 6**
**(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**

ఆషాడ మాసం వచ్చిందంటే చాలు ఏ ఉరిలో ఇంట్లో చూసినా గోరింటాకు సందడే కనిపిస్తుందని, అమ్మాయిలచేతులుగోరింటాకుతోమెరిసిపోతుంటాయ ని, కావున గోదావరిఖని లోని 33వ డివిజన్ లో మహిళలు అనందోత్సవాల మధ్య గోరింటాకు వేడుకలు ఘనంగా జరిగాయని స్థానిక మహిళలు తెలిపారు.

ఈ సందర్భంగా సౌజన్య, లత మాట్లాడుతూ పురాణాల్లోనూ గోరింటాకు ప్రత్యేక స్థానం ఉందని, ఏళ్ల నుండి వస్తున్న సాంప్రదాయాలను ఇప్పటికీ పాటిస్తూనే ఉన్నామని ఫాస్ట్ కల్చర్ లో పడిపోకుండా ఓల్డ్ ఇస్ గోల్డ్ అంటూ మహిళలు సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల్లో ఏదో ఒక నిగూడా అర్థం ఉంటుందన్నారు.

అందులోఒకటి గోరింటాకు పండగ. తెలుగు



లోగిళ్ళలో పండగ అయినా, పబ్బమైనా, మహిళల చేతులు, కాళ్లు గోరింటాకుతో మెరిసిపోతుంటాయి. ఇక ఆషాడ మాసంలో గోరింటాకును నూరి,

చేతులకు పెట్టుకుంటే, శరీరానికి కూడా ఎంతో మంచిదని అన్నారు.

గోరింటలో ఎన్నో ఔషధ గుణాలు దాగి ఉన్నాయని పరిశోధనలో కూడా రుజువైంది. గ్రీష్మరుతు ముగిసి వర్ష ఋతువు ప్రారంభమవుతుందని, గ్రీష్మంలో మన శరీరంలో వేడి ఎక్కువగా ఉండి, బయటి వాతావరణంచల్లగాఉంటుంది,దీంతోబాడీటెంపరేచర్



తగ్గి,జ్వరాలు, అనారోగ్య సమస్యలు, ఎక్కువగా వస్తూ ఉంటాయి. గోరింటాకు లోని ప్రత్యేక గుణం వల్ల, శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. అందుకే ఆషాడంలో గోరింటాకు అర చేతిలో, పాదాలకు పెట్టుకుంటారు. అందుకే ఈ కాలంలో గోరింటాకు తప్పక పెట్టుకోవాలని తెలియజేశారు.

తదనంతరం మహిళలు సందడి చేసారు.

ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో డివిజన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో చాంపియన్స్ ను అభినందించిన బండి సంజయ్

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

జూన్ నెల 23 నుండి 25వ తేదీ వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్ లో జరిగినటువంటి జూనియర్ తైక్వాండో ఛాంపియన్షిప్ లో కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన పడకంటి కాశివిశ్వనాథ్, బుసారపు వెంకటేష్ గౌడ్, స్పందన, సౌమ్య, రాంచరణ్, విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించి 7 గోల్డ్ , 1 సిల్వర్ , 1 రజత పథకాలు సాధించిన విద్యార్థులను కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, మన పార్లమెంట్ పరిధిలోని చొప్పదండి పట్టణ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించడం చాలా సంతోషంగా



ఉందని అన్నారు. నేటి విద్యార్థులు కష్టపడి బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ కరీంనగర్ పార్లమెంట్ పరిధి లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికి ఉచితంగా సైకిల్ లను 8,9 తేదీల్లో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్, కోచ్ శ్రీగాధ సంతోష్, నేషనల్ రేపరి రమ్య మరియు పిల్లల తల్లిదండ్రులు పడకంటి రాజు, శ్రీగాధ లక్ష్మన్, బుసారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి: ఆర్టీసీ బస్ ఢీ.. మహిళ మృతి

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

భువనగిరి పట్టణంలోని ఆర్టీసీ బస్సు ఢీ కొని మహిళ మృతి చెందిన ఘటన భువనగిరిలో జరిగింది. బీబీనగర్ మండలం మొగ్దుంపల్లికి చెందిన దంపతులు సిల్వేరు సత్యనారాయణ మల్లమ్మ టీవీఎస్ లూనాపై వెళ్తున్నారు. నల్గొండ నుంచి భువనగిరి వైపు వస్తున్న ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్ భువనగిరి జమాన్జూడ చౌరస్తా వద్ద వారిని ఢీ కొట్టింది.

ఈ ప్రమాదంలో మల్లమ్మ మృతి చెందింది.



సత్యనారాయణకుగాయాలవగా ఆసుపత్రికి తరలించారు.

## కొండమల్లేపల్లి :పేకాట స్థావరం పై పోలీసుల దాడి



**జనసముద్రం న్యూస్ జులై 6, నల్గొండ జిల్లా. కొండమల్లేపల్లి**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని కేశఖండ నుండి రాముని గుండ్ల తండాకు వెళ్లే దారిలో పేకాట స్థావరంపై శుక్రవారం పోలీసులు దాడి చేశారు ఎస్సై అజ్మీరా రమేష్ తలిపిన వివరాల ప్రకారం ఓ గుట్ట చాటున పేకాట ఆడుతున్నారనే సమాచారంతో దాడి చేసి ఐదుగురు జూదరులను అదుపులోకి తీసుకొని 31 వేల నగదు ఐదు సెల్ ఫోన్లు మూడు బైకులు రెండు సెట్ల పెకలు స్వాధీనంచేసుకొనికేసునమోదు చేసినట్లు మరో నలుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు

## పీర్ల పండుగ ఉత్సవానికి హాజరైన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూలై 6**

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా లో ఉన్న దర్గాలో గౌస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పీర్ల పండుగ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై పీర్ల దేవుళ్ల ప్రతిమలను పూజించడం జరిగింది.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉండే ముస్లిలందరూ రంజాన్, బక్రీద్ తర్వాత జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో మొహర్రం(పీర్ల పండుగ) ఒకటి అని అన్నారు. డివిజన్ ప్రజలందరూ కులమతాలకి అతీతంగా అన్నిపండుగలు



ఆనందంగాజరుపుకోవాలనితెలియచేసారు.

కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, ఇమ్రాన్, పద్మారావు, సుబాబా, కళ్యాణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డా.ఎల్లాల అంజిత్ రెడ్డి మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో మెట్టుపల్లి ఆర్ఎంపీల క్లినిక్లను ఆకస్మికంగా తనిఖీ



**కోరుట్ల నియోజకవర్గం,(జూలై.06)(జనసముద్రం న్యూస్ ):**

మెట్‌పల్లి పట్టణంలోని డాక్టర్ అంజిత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎంపీలు పరిధిని దాటి వైద్యం చేయకూడదని రోగులకు సలైన్లు పెట్టడం, ఇంజక్షన్లు చేయడం, అతిగా అనవసరమైన ఆంటీబయాటిక్ లాంటి మాత్రలు వినియోగించిప్రజలఆరోగ్యాలతో చెలగాటమాడకూడదని, రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని క్లినిక్ బోర్డుల పైన ప్రథమ చికిత్స కేంద్రము అని మాత్రమే ఉండాలని అన్నారు.

ఆర్ఎంపీలు తమ పరిధి దాటి చికిత్స అందించినట్లయితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

తనిఖీల్లో సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## నల్గొండ లో విషాదం నెలల కుమార్తెతో తల్లి ఆత్మహత్య

**జనసముద్రం న్యూస్ జూలై 6 నల్గొండ జిల్లా**

నల్గొండ జిల్లా శౌలి గౌరారం మండలంలోని వంగతుర్తి గ్రామంలో ఉదయ విధాలక ఘటన చోటుచేసుకుంది గ్రామానికి చెందిన వాని 29 తన నెలల వయసున్న కుమార్తెతో కలిసి భావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది ఈ ఘటన గ్రామము విషాదాన్ని నింపింది సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది



## ఆషాడ మాసం ఉప్పలమ్మ బోనాలు గుడి అలంకరణ



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

ఆషాడం మాసం సందర్భంగా రేపు భువనగిరి పట్టణంలో మీనా నగర్ లోని ఉప్పలమ్మ బోనాల పండుగ సందర్భంగా గుడి దగ్గర పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు హే రే కార్ శ్రీను మాట్లాడుతూ రేపు ఉదయం 11 గంటలకు అమ్మవారి బోనం తొట్టెల సమర్పించడం జరుగుతుంది కావున భువనగిరి పట్టణ ప్రజలు పిట్టల బాలరాజ్‌బీ బోయిని బాలయ్య రవి మధు, రాజు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాల్సిందిగా కోరుకుంటూ జై ఉప్పలమ్మ జై జై ఉప్పలమ్మ తల్లికి జై నాయకులు పాల్గొన్నారు.

## చిగురు మామిడి నూతన ఎస్సై సాయి కృష్ణ కి శుభాకాంక్షలు తెలిపిన రఘునాథ్ రెడ్డి




**చిగురుమామిడి జనసముద్రం న్యూస్ జూలై 5:**

నూతన ఎస్సై సాయికృష్ణ ని స్థానిక పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి పువ్వుల మొక్క అందజేసి

శుభాకాంక్షలు తెలిపిన గాదె రఘునాథ్ రెడ్డి ( సీనియర్ జర్నలిస్ట్ ) లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మొన్నటి వరకు ఇక్కడే ప్రొఫెషనల్ ఎస్సైగా పనిచేసిన సాయి కృష్ణ ఇక్కడికే తొలి పోస్టింగ్ రావడంపై మండల ప్రజలు అభినందిస్తున్నారు ఎస్సై సాయి కృష్ణ మాట్లాడుతూ మండలంలో గంజాయి పేకాట డ్రగ్స్ వంటివి నిషేధం 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు శాంతి భద్రతల పరిరక్షణకు మండల ప్రజలు సహకరించాలని కోరారు

## హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన రామకృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.06)జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామానికి చెందిన బీబీనగర్ మాజీ జెడ్పిటిసి వాకిటి బాల్ రెడ్డి కుమారుడు వాకిటి రామకృష్ణారెడ్డి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన సందర్భంగా వారికి హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన బీబీనగర్ పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం బాల్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టోన్స్ అండ్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి.



# 30 రోజులలో ఇళ్లు ఖాళీ చేయాలి:- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## వయోవృద్ధుల సంరక్షణ చట్టం పరిధిలోని దరఖాస్తు పై తీర్పు వెలువరించిన జిల్లా కలెక్టర్



**జనసముద్రం న్యూస్ : జూలై 6**

వయో వృద్ధుల సంరక్షణ చట్టం పరిధిలోని ఒక కేసు విచారించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 30 రోజులలో కొడుకు ఇళ్ళు ఖాళీ చేయాలని తీర్పును వెల్లడించారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వయో వృద్ధుల సంరక్షణ చట్టం పరిధిలోని కేసు విచారించారు.

రామగుండం మండలములోని ఎఫ్.సి.ఐ ప్రాంతానికి చెందిన ఒక వృద్ధురాలు తన కుమారుడు తన సంక్షేమం, పోషణ చూసుకోవడం లేదని తనని మానసికంగా వేదిస్తూ భయ భ్రాంతులకు గురిచే స్తున్నాడని, అంతే కాకుండా రెవెన్యూ డివిజినల్ అధికారి, పెద్దపల్లి తన కుమారుడిని ఇంటి నుండి ఖాళీ చేయుటకు ఇచ్చినటువంటి ఉత్తర్వులు అమలు జరుగలేదని తెలుపుతూ తన భర్త నిర్మించిన ఇంటి నందు తన మిగిలిన శేష జీవితాన్ని అందులో ప్రశాంతంగా గడపాలని తన కుమారుడిని ఇంటి నుండి ఖాళీ చేపించి తనకు న్యాయం చేయమని కోరుతూ జిల్లా కలెక్టర్, పెద్దపల్లి కి తల్లిదండ్రులు,వయోవృద్దుల పోషణ మరియు సంరక్షణ చట్టం, 2007 క్రింద దరఖాస్తు చేసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, దరఖాస్తును పరిశీలించి తల్లిదండ్రులు,వయో వృద్దుల పోషణ , సంరక్షణ చట్టం, 2007 క్రింద అప్పీలు గా నమోదు చేసి ఇరు వర్గాలకు నోటీసులు జారీ చేసి విచారణ జరుపగా అర్జీదారు కుమారుడు అర్జీదారు యొక్క పోషణ, సంక్షేమం సరిగా చూసుకోవడం లేదని అందువల్ల అర్జీదారు మానసికంగావేదనకుగురిఅవుతున్నాడని తెలిసింది.

ఈ విషయములో అర్జీదారు యొక్క కుమారుడికి ఇంటి నుండి ఎందుకు ఖాళీ చేయకూడదో తెలుపుటకు నోటీసులు జారీ చేయగా అర్జీదారు కుమారుడు అట్టి ఇల్లు వారసత్వ సంపద అని అందులో తనకు వాటా కలదని తెలిపినారు. ఈ అంశంలో పూర్తి విచారణ జరిపి తల్లిదండ్రులు, వయో వృద్దుల పోషణ సంరక్షణ చట్టం, 2007 లోని సెక్షన్ (23) , 21(3)(బి) నియమం క్రమం అర్జీదారు యొక్క భద్రత, శ్రేయస్సు గౌరవాన్ని పరిగణనలోకి తీసుకొని అర్జీదారు యొక్క కుమారుడిని (30) రోజులలో ఇంటిని ఖాళీ చేస్తూ ఇకపై అర్జీదారునకు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు .

ఒకవేళ ఇట్టి ఆదేశాలను ఉల్లంఘించినచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ఇట్టి ఆదేశాల అమలు జరిగేలా చూడాలని జిల్లా సంక్షేమ అధికారి,పెద్దపల్లి, సంబందిత పోలీసు అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడమైనది.

జన్మనిచ్చినతల్లితండ్రులబాగోగులనుచూసుకోవాల్సిన భాద్యత వారి సంతానం పై ఉంటుందని, వారిని నిర్లక్ష్యం చేసిన వారిపై చట్ట రిత్యా చర్యలు గైకోనబడునని కలెక్టర్ తెలిపారు.

# రైల్వే వంతెనకు ఇరువైపులా రోడ్డును జెసిబి సహాయంతో చదును చేయించిన ఐక్య కార్యాచరణ కమిటీ

**-రైల్వే వంతెన పనులను తొందరగా పూర్తి చేయాలి**
**-ఇల్లు కోల్పోతున్న బాధితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి**
**-ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు**



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.05)జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపాలిటీలో ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో కొండాపూర్ రైల్వే వంతెన నిర్మాణ పనులు నత్త నడకనసాగుతున్నసందర్భంగాఘట్కేసర్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పడుతున్న బాధలను వారి ఆవేదనను గ్రహించి వారి ప్రయాణానికి సులువుగా ద్విచక్ర వాహనాలు మరియు కార్లు వెళ్లేటట్టు వంతెనకు ఇరువైపులా ఉన్న రోడ్డును స్వచ్ఛందంగా జెసిబి సహాయంతో చదును చేయించారు. ఐక్య కార్యచరణ కమిటీ చేస్తున్న కృషిని వారు చేస్తున్న పనిని ఘట్కేసర్ మున్సిపాలిటీ ప్రజలు తమ సంతోషాన్ని తెలియపరుస్తున్నారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా సులువుగా వాహనాలు వెళ్లేటట్టు చేసినఐక్య కార్యచరణ కమిటీ కి ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని రైల్వే వంతెన పనులు తొందర్లో పూర్తి అయ్యేటట్టు స్థలాలు ఇల్లు కోల్పోతున్నబాధితులకు తక్షణమే వారికి నష్టపరిహారం చెల్లించాలని. ప్రజలతో ఎన్నుకోబడ్డా ప్రజా ప్రతినిధులు తమ విధిని మర్చిపోకుండా ప్రజలసమస్యలనుపరిష్కరించేదాకావిశ్రమించకూడ దని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు బచ్చు నగేష్ కుమార్ గుప్తా,ఎండి సిరాజ్, మాజీఎంపీపీబండారిశ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపిటిసి మేకలనర్సింగరావు,దికొండా రఘు,వేణు తదితరులు పాల్గొన్నారు.

# కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కనక అమూల్యను పరామర్శించిన ఆత్రం సుగుణక్క

**ఖానాపూర్ నియోజకవర్గం. జనసముద్రంన్యూస్,జూలై 06:**

ఉట్నూర్: హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన కనకరాజు గుస్సాడి టీం లీడర్ కనక సుదర్శన్ కుమార్తె కనక అమూల్యను టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి అమూల్య ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.మెరుగైన వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న అమూల్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.సుగుణక్క వెంట కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్,మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేష్ తదిరులు వున్నారు.



# సుపరీపాలనలో తొలి అడుగు 5 పంచాయితీలలో పాల్గొన్న ఎమ్మెల్యే.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 6**
**ద్వారకాతిరుమల మండల ప్రతినిధి**

ద్వారకాతిరుమల మండలంలో గుణ్ణం పల్లి, సత్తాల, బుట్టాయిగూడెం ,పి కన్నాపురం, నారాయణపురం పంచాయతీలలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు శనివారం నాడు మద్దిపాటి వెంకటరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి నేరుగా మాట్లాడడం వారి అభిప్రాయం తెలుసుకోవడం భవిష్యత్తులో ప్రజా సంక్షేమ పాలన ఎలా ఉంటుందో వివరించారు



ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా రాష్ట్రం అభివృద్ధి చెందేలాపాలన ఉంటుందని అందుకు ప్రజలందరూ సహకరించాలని ఇదే ప్రజల పాలన నిదర్శనం అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ,మండల పార్టీ సీనియర్ నాయకులు దేవరపల్లి వీరాస్వామి చౌదరి ఏపూరి బాలయ్య, మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ ,మాసిరెడ్డి హరిబాబు గ్రామ పార్టీ అధ్యక్షులు చాట్రాది శ్రీను, దేవరపల్లి హేమంత్, నాదెండ్ల వేణు ,మొగతడగల ఓం ప్రకాష్, నాదెళ్ల వెంకటేశ్వరరావు,పోతనవెంకటేశ్వరరావు,సూరిబాబు ,ఏపూరి కిషోర్ అన్ని గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా 103 అంతర్జాతీయ సహకార దినోత్సవం

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 6.**

ఐక్య రాజ్య సమితి , అంతర్జాతీయ కోపరేటివ్ అసోసియేషన్ వారు నిర్దేశించిన 103వ అంతర్జాతీయ సహకార దినోత్సవం పల్నాడు జిల్లా జిల్లా సహకార కార్యాలయంలో జూలై 5 న జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ఎం నాగరాజు సహకార పతాకావిష్కరణ కావించారు సహకారంతోనే సత్వర సామాజిక దేశాభివృద్ధి అనే థీమ్ తో సహకార సంఘంలు పనిచేస్తున్నాయని రాబోయే రోజుల్లో సిబ్బంది మరింత నైపుణ్యాలను నేర్చుకొని కంప్యూటర్ ద్వారా సహకార సంఘాలని పారదర్శకంగా నడపాలని కోరారు. డివిజనల్ కోఆపరేటివ్ అధికారి కే తిరుపతయ్య సిబ్బంది చేత సహకార ప్రతిజ్ఞ చేయించి సహకార సూత్రాలు యొక్క ఆవశ్యకతను వివరించారు ప్రస్తుతం 14 జిల్లాలో సహకార సంఘం ప్రగతిని నాలుగు పెట్రోల్ బంకులు, ఒక కోల్డ్ స్టోరేజీ ఉన్నాయని ఇంకా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయని వివరించారు. సబ్ డివిజనల్ కోఆపరేటివ్ అధికారి స్వర్ణ చినరామిరెడ్డి మాట్లాడుతూ గత ఐదు రోజుల నుండి అన్ని సహకార సంఘాల కార్యాలయాల్లో ప్రభుత్వం నిర్దేశించినట్లు మోడల్ ఆడిటింగ్ మెంబర్షిప్ డ్రైవ్ , సెమినార్స్,సహకార పతాకావిష్కరణ, సహకారప్రతిజ్ఞలు,కంప్యూటర్ సర్వీస్ కార్యక్రమాలు, జరుగుతున్నాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ సిబ్బంది, సూపరింటెండెంట్ కార్తీక్, సీనియర్ ఇనస్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలో మంత్రి వాకిటి శ్రీహరిని సన్మానించిన ఆత్రం సుగుణక్క

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూలై 06**



ఆదిలాబాద్: తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర పశు సంవర్ధక,పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖల మంత్రి వాకిటి శ్రీహరి ని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మర్యాదపూర్వకంగా కలిశారు.శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసి గిరిజనులు ఎక్కువగా ఉన్నారని,పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రిని సుగుణక్క కోరారు..జిల్లాలో పార్టీ, రాజకీయాలకు సంబంధించి పలు విషయాలపై ఇరువురు చర్చించారు.సుగుణక్క వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ రెడ్డి,మాజీ సర్పంచ్ కనక ప్రతిభ, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# రైతులకు కావలసిన యూరియా అందుబాటులో

**జనసముద్రం న్యూస్ కొత్తగూడ (జులై 6 )**

కొత్తగూడ మండలం లోని రైతులకు మండలం లో కావల్సిన యూరియా అందు బాటులో ఉంది. ఉదయం కూడా 35 టన్నుల (777 బస్తాల) యూరియా పొగుళ్లపల్లి సొసైటీ కి రావడం జరిగింది.

యూరియాను లారీ నుండి గోదాంలో వేస్తున్నప్పుడు రైతులు లైను గా ఉండడం జరిగింది.ఇప్పుడు ఇంకా 17.5 టన్నుల (390 బస్తాల) యూరియా సొసైటీ వద్ద అందు బాటులో ఉంది.ఇంకా మండలానికి యూరియా తెప్పించడం జరుగుతుంది కాబట్టి ఇప్పుడే విత్తనాలు వేసే సమయం కావున రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా మండలం లోని రైతు సోదరులకు మనవి.

పంటలకు మోతాదుకు మించి యూరియా వాడకండి.తర్వాత పంట కాలానికి కూడా కాకుండా, ఇప్పుడు అవసరం ఉన్న మేరకు మాత్రమే యూరియా నీ కొనుగోలు చేయండి. యూరియా బస్తాలకి ప్రత్యామ్నాయంగా నానో యూరియా నీ వాడవలసిందిగా రైతులకు కొత్తగూడ మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ తెలియజేసినారు

# త్యాగానికి ప్రతీక మొహర్రం

## పీర్లకు దట్టీలు సమర్పించి, ప్రార్థనలు చేసిన బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ (బి జె ఆర్)



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

భువనగిరి : త్యాగానికి ప్రతీక మొహర్రం అని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం మొహర్రం (పీర్ల పండుగ)సందర్భంగా భువనగిరి మున్సిపల్ పట్టణంలోని భార – ఇమామ్ తోపాటు వివిధ అషూర్ కానాలలో ఏర్పాటు చేసిన పీర్లకు దట్టీలు కట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

గత పదెళ్లు బీఆర్ఎస్ పాలనలో కాకుండా ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను భగవంతుని ఆశీస్సులతో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఒక్కొక్కటి తూచా తప్పకుండా అమలు చేస్తున్న ప్రభుత్వం అన్ని మతాలకు సమప్రాధాన్యం ఇస్తున్నదని ఆయన అన్నారు. జిల్లాలోని భువనగిరి పట్టణంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలంతా సుఖ సంతోషాలతో మతసామరస్యంతో సోదర భావంతో శాంతియుతంగా కలిసిమెలిసి ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో హీరేకార్ శ్రీనివాస్,పిట్టల బాలరాజ్, ఎండి సలావుద్దీన్, సయ్యద్ ముల్తానిషా, కాల్య నాగరాజ్, సోమ రవీందర్ రెడ్డి, ఎండి అక్బర్,బోయిని బాలయ్య, కమ్మ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ హస్తం ఫౌండేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు,నోట్ బుక్స్ పంపిణీ







**మేడ్చల్ మల్కాజిగిరిజిల్లా (జులై.06)జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:**

ప్రేమ హస్తం ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రెవరెండ్ డాక్టర్ దార్ల విజయ్ రెవరెండ్ డాక్టర్ దార్ల ఎలిజిబెత్ వారి సహకారంతో కావ్య ఆర్ఫన్ చిల్డ్రన్స్ జాయ్ అర్ఫాన్ చిల్డ్రన్ సరోజిని ఆర్ఫన్ చిల్డ్రన్స్ మరియు ప్రేమ హస్తం ఫౌండేషన్ లోని ఆర్ఫన్ చిల్డ్రన్ కు నోటు పుస్తకాలు బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా దార్ల విజయం మాట్లాడుతూ విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తిని పెంచి వారిని ప్రోత్స హించటకు ఇలాంటి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని మాకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని అన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సన్ రైస్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ,(జులై.06)జనసముద్రం న్యూస్ :**

ఘట్కేసర్ లో నివాసం ఉంటూ ఉప్పల్ లో ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో సెక్యూరిటీ గార్డ్ గా పని చేస్తున్న గుంట రమేష్ కొన్నిరోజుల రోజుల క్రితం ఆర్థిక సమస్యల వల్ల ఆత్మహత్య చేసుకుని చనిపోయారు.ఇతనికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.భర్త చనిపోయి ఆర్థిక ఇబ్బందులలో ఉన్న కారణంగా అతని భార్య అర్చన ఆర్థిక సహాయం కోసం ట్రస్ట్ ను సంప్రదించారు. శనివారం రోజున సన్ రైస్ చారిటబుల్ ట్రస్ట్ తరపున పిల్లల భవిష్యత్ నిమిత్తం రూ.20,000/-వేల రూపాయలతో పోస్ట్ ఆఫీసు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ ఎన్ ఎస్ సి అందజేశారు.




ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు వై.సుందరరావు, ఎం.శ్రీకాంత్,కె.రమాదేవిమహిపాల్గౌడ్(మాజీకౌన్సిలర్) విరారెడ్డి,బంగారి బాబు,సోమయ్య,ఎన్.రామయ్య, ఎస్.గీత టీచర్,సిహెచ్.హేమలత టీచర్, సిహెచ్. సంతోష్.ఎ.సత్యం పాల్గొన్నారు.

# పచ్చదనం ప్రగతికి సోపానం

## ఎస్ఆర్ డిజి స్కూల్ ప్రిన్సిపల్ మానస

**కరీంనగర్(జనసముద్రం న్యూస్):**

గో గ్రీన్ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్లోని అశోకనగర్ ఎస్ఆర్ డిజి స్కూల్ విద్యార్థులు పండ్లు మరియు పూల మొక్కలు నాటారు.

పచ్చదనాన్ని పెంచడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ స్కూల్స్ జోనల్ ఇన్‌ఛార్జ్ శశిధర్ మాట్లాడుతూ..

మనం పచ్చదనాన్ని పెంచితే ఎలాంటి వ్యాధులనైనా నివారించవచ్చు, ఆక్సిజన్ స్థాయి పెంచగలుగుతాము కాబట్టి ప్రతిఒక్కరు మొక్కను నాటలి చెట్లు పెరిగి మనకు ఫలాలను ఇస్తాయి ఆ పండ్లు తినడం వల్ల మన శరీరానికి ఆరోగ్యం లభిస్తుందని మరియు గాలిలో ఆక్సిజన్ పెరుగుతుంది, ఇది మనల్ని ఆరోగ్యావంతులుగా చేస్తుందని ఎస్ఆర్ పాఠశాల ప్రిన్సిపల్ మానస అన్నారు. విద్యార్థులు మరియు అధ్యాపకబృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ ను కలిసిన బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్



**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూలై 06**

ఆదిలాబాద్ రిమ్స్ (రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) డైరెక్టర్ డా,, జైసింగ్ రాథోడ్‌ను శనివారం బి ఆర్ ఎస్ వి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్ మర్యాద పూర్వకంగా కలిసి వర్షాకాలం నేపథ్యంలో విస్తరిస్తున్న సీజనల్ వ్యాధుల పై దృష్టి సారించాలని కోరారు. ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను గుర్తిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన డైరెక్టర్‌ను కోరారు. తగిన సంఖ్యలో వైద్య సిబ్బంది, ఔషధాల సమీకరణ, అవగాహన కార్యక్రమాలు వంటి అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ మాట్లాడుతూ వర్ష కాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు కానీ ప్రజలు కానీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జై సింగ్ రాథోడ్ తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం సమిష్టిగా కృషి చేద్దాం అని ఆయన పేర్కొన్నారు.అనంతరం జై సింగ్ రాథోడ్ గారిని శాలువతో ఘనంగా సత్కరించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram